నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
గురువారం 15 జూన్ 2023

ఏఐపీఎస్‌వో ఆధ్వర్యంలో చెస్ పోటీలు



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం ఆధ్వర్యంలో విప్లవ వీరుడు గెరిల్లా పోరాట యోధుడు చేగువేరా జయంతి సందర్భంగా విద్యార్థులకు చెస్ పోటీలు నిర్వహించినట్లు జిల్లా కార్యదర్శి వి కురుమూర్తి తెలిపారు. ఆధ్వర్యంలో విప్లవ వీరుడు, గెరిల్లా పోరాట యోధుడు చేగువేరా జయంతి పురస్కరించుకొని పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్‌లో బుద్ధభవన్‌లో యువతి, యువకులకు చెస్ పోటీలు నిర్వహణ కార్యక్రమాన్ని జిల్లా నాయకులు జగపతిరావు, లక్ష్మణ్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చేగువేర జీవించిన 40 ఏండ్ల చిన్న వయసులోనే తన స్నేహితుడు అల్బెర్టో గ్రనేడో కలిసి లాటిన్ అమెరికాలో ని ఆర్జెంటినా, చిలి, పెరు, కొలంబియా, వెనిజులా, బొలివియా తదితర దేశాల్లో సైకిల్ మోటార్ యాత్రచేసి పెద్దఎత్తున పోరాడి అభ్యుదయ ప్రభుత్వాలుగా మారడంతో కీలక పాత్రవహించాడన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని యువతి, యువకులు సమాజ మార్పుకోసం కృషి చేయాలని కోరారు. చెస్‌పోటీల్లో గెలుపొందిన విజేతలు కె.శివకుమార్, మునీర్, విశ్వ చరణ్ ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఐప్సో జిల్లా నాయకులు ప్రవీణ్ కుమార్, వీ. కురుమూర్తి, విజయకుమార్, ఎన్. కురుమూర్తి, ఖయ్యూం, ఖాజామైన్ ద్దీన్, కిరణ్, గోపాల్ పాల్గొన్నారు.

మనఊరు -మనబడి పనులను త్వరగా పూర్తి చేయాలి



తాడూరు : మనఊరు- మనబడి పనులను త్వరగా పూర్తిచేయాలని జిల్లా విద్యా శాఖ అధికారి గోవిందరాజులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని మన ఊరు- మనబడి ఎంపికైన పాఠశాలలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు -మనబడి పథకంలో ఎంపికైన పాఠశాలలలో జరుగుతున్న పనులను త్వరగా పూర్తిచేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. జిల్లా సెక్టోరియల్ అధికారి నూరుద్దీన్, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠాలు చెప్పేదెవరు..?

- ఉపాధ్యాయులు లేక విద్యార్థుల అవస్థలు
- విద్యావలంటీర్ల ఏర్పాటుపై మొదలు కాని కసరత్తు
- ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేట్ పాఠశాలలవైపు చూపు
- ఆందోళనలో విద్యార్థులు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టు కోవాలని అన్నారు పెద్దలు. ప్రభుత్వ పాఠశాలలను నడిపించడంలో ప్రభుత్వం ఈ సూత్రాన్ని పాటిస్తున్నట్లుగా కనిపించడం లేదు. విద్యాసంవత్సరం ప్రారంభంలో సరైన దృష్టి సారించకపోతే ఉత్తమ ఫలితాలు ఎలా వస్తాయి. గతేడాదితో పోల్చితే ఈసారి ఉత్తర్ణతశాతం ఘణనీయంగా పడిపోయింది. ఈసారి బోధకులు లేక, మౌళిక వసతులు, పాఠ్య పుస్తకాలను అందుబాటులో ఉంచపోవడంతో ఫలితాలపై తీవ్ర ప్రభావం పడ నుంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఖాళీల కొరతను అధిగమించి సమస్యల ను పరిష్కారం చేయాలని పలు పార్టీలు ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు. విద్యాసంవత్సరం ప్రారంభంలోనే సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. ప్రభుత్వం ఒకవైపు కార్పొరేట్ పాఠశాలలకు పోటీ పడాలని చెబుతూనే మరోవైపు పాఠ్యాంశాలను బోధించే గురువులను నియామకం చేయడం లేదు. ఏళ్ల తరబడి ఖాళీలు ఉండటం చేత పేదమధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదు. ఉమ్మడి మహబూబ్‌నగర్‌జిల్లాలో 3,177 పాఠశాలలు ఉండగా 13, 485 మంది విద్యార్థులు మాత్రమే పనిచేస్తున్నారు. 1968 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఖాళీ స్థానాలను భర్తీ చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోంది. ముఖ్యంగా విద్యావలంటీర్ల నియామకం విషయంలోనూ.. నిర్ణయం తీసుకోవడం లేదు. దీంతో విద్యారంగంపై తీవ్ర ప్రభావం పడి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదనే విమర్శలు ఉన్నాయి. వీటితో పాటు సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలోనూ.. ఖాళీల సమస్య వెంటాడుతుంది. ఉమ్మడి జిల్లాలో గిరిజన, వెనకబడిన, ఎస్సీ, ఎస్టీ, కస్తూర్బా పాఠశాలల్లో మొత్తం వెయ్యి ఖాళీలు ఉన్నాయి. ఒక గద్వాల జిల్లాలోనే సాంఘీక సంక్షేమ గురుకులాల్లో తెలుగు -6 , హిందీ 2 , ఆంగ్లం 12, గణితం 13, ఫిజికల్ సైన్స్ 5, బయోసైన్స్ 4, సాంఘీకం 13 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఖాళీ పోస్టులు భర్తీచేయకుండా నాణ్యమైన విద్య ఎలా అందుతుందని విద్యార్థి సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

విద్యార్థులకు మౌళిక వసతులు కల్పించాలి



విద్యార్థులు సమస్యల కోరల్లో చిక్కుకున్నారు. విద్యాసంవత్సం ప్రారంభంలో సమస్యలు పరిష్కరించకుండా ఉత్తమ ఫలితాలు ఎలా వస్తాయి. కార్పొరేట్ విద్యాసంస్థలతో పోటీ ఎలా పడుతారు. ముఖ్యంగా రాష్ట్ర, కేంద్ర బడ్జెట్లలో నిధులు పెంచి విద్యార్థులకు మౌళిక వసతులు ఏర్పాటు చేయాలి. లేనిచో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం.

\- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి, ప్రశాంత్, మహబూబ్‌నగర్

కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోండి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్ మూర్తి



నవ తెలంగాణ- మహబూబ్‌నగర్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నడుస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ ఎల్ మూర్తి అన్నారు. బుధవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా విద్యార్థుల యొక్క తల్లిదండ్రులను విద్యార్థులకు మాయ మాటలు చెప్పి విచ్చలవిడిగా ఫీజులు తీసుకొని అడ్మిషన్లు చేసుకుంటున్నారన్నారు. తక్షణమే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తరగతి గదిలో ఫర్నిచర్, టాయ్లెట్స్ సరిగ్గా లేకున్నా విద్యార్థి జీవితాలతో చెలగట మాడుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఫీజు నియంత్రణ చట్టం త్వరలో అమల్లోకి తేవా లని వారు కోరారు. లేనిచో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. అదేవిధంగా కళాశాలలో, పాఠశాలలో పుస్తకాలు, డ్రెస్సులు అని దందా నడుపుతున్నారన్నారు. వారిపై డీఐఈఓ స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భరత్, కార్యదర్శి ప్రశాంత్, నందు, ఈశ్వర్, రాధికా, రమాదేవి, శ్రీనాథ్, అంజి తదితరులు పాల్గొన్నారు.

135 మెడికల్ సీట్లు సాధించిన రిషి మెడికల్ అకాడమీ విద్యార్థులు

- పక్కా ప్రణాళికతో ఉత్తమ ఫలితాలు
- డైరెక్టర్ చంద్రకళ వెంకట్



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 2023 యూజీ నీట్‌ఫలితాలలో జిల్లా కేంద్రంలోని మెడికల్ ఐఐటీ అకాడమీ విద్యార్థులు 135 మెడికల్స్ సాధించినట్లు డైరెక్టర్ చంద్రకళ వెంకట్ అన్నారు. బుధవారం విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2016లో తమ అకాడమీ ప్రారంభించిన ఏడాదిలో 16 సీట్లు సాధించామని తెలిపారు. ఈ ప్రాంతం నుంచి మెడికల్ విద్యను చదవడానికి దూర ప్రాంతాలకు వెళుతున్న విద్యార్థులకు ఇక్కడే నాణ్యమైన విద్యను అందించాలని ఉద్దేశంతో తమ అకాడమీ స్థాపించి పక్కా ప్రణాళికతో బోధన చేస్తున్నామని వారు తెలిపారు. తమ కష్టానికి నిదర్శనమే నేడు తమ అకాడమీకి వచ్చిన 135 మెడికల్ సీట్లు అని వారు తెలిపారు. దీంతోపాటు 500 మార్కులులోపు 13మంది పైగా 41మంది 450 మార్కులు పైగా 75 మంది, విద్యార్థులు మార్కులు సాధించాలని తెలిపారు. ఈ ఫలితాలు సాధించడంలో అధ్యాపక బృందం తమ సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు సహకారం ఉందన్నారు. తమపై మరింత బాధ్యత పెరిగిందని గుర్తు చేశారు. రాబోయే రోజులలో మరింత పట్టుదలతో ఎక్కువ మెడికల్ సీట్లు సాధించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మారెడ్డి చంద్రారెడ్డి కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ -రాజాపూర్

మండలంలోని దొండ్లపల్లి గ్రామనికి చెందిన కావలి నరసింహులు కూతురు శ్రావని వివాహానికి రూ. 10వేలు, తిరుమలాపూర్‌లో నర్సంపల్లి తండాకు చెందిన రాజునాయక్ కూతురు అనిత వివాహానికి రూ. 10 వేలు, కొర్ర తండా గ్రామపంచాయతీలోని బదిలీతండాలో రంగ్యానాయక్ కూతురు లలిత వివాహానికి రూ. 10వేలు బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి యువసేన సభ్యుల ద్వారా బుధవారం ఆర్థిక సాయన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవిరంజిత్ గౌడ్, ఆంజనేయులు, రామాంజనేయులు, మురళి, నాగరాజు, రాము, రమేష్, అంజి, నవీన్, నరేష్, శివకుమార్ పాల్గొన్నారు.

చేగువేరా ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

చేగువేరా ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని ప్రజా సంఘాల నాయకులు తెలిపారు. బుధవారం సీఐటీయూ జిల్లా కార్యాల యంలో చేగువేరా జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్ మాట్లాడుతూ.. 39 సంవత్సరాల జీవిత కాలంలో ఆయన ప్రపంచ యాత్ర చేశారని, ప్రపంచ విముక్తి కోసం తన ప్రాణాలనే తృణపాయంగా అర్పించారని. చేగువేరా కవి, విమర్శకుడు విప్లవకారుడు, ఉపన్యాసకుడు, పెద్ద విప్లవకారుడని ఆయనను కొనియాడారు. అమెరికా సైన్యాలు ఆయనను చంపారని ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు తిరుమలయ్య, ఎర్ర నరసింహులు, విశ్వనాథం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు భారత్, మొగిలి, మణికంఠ ఈశ్వర్, నందు, సత్యం, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మణికొండలో అక్షరాభ్యాస



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మండలంలోని మణికొండ ఉన్నత పాఠశాలలో బుధవారం అక్షరాభ్యాసం నిర్వహించినట్లు ఉపాధ్యాయులు వెంకటేష్ తెలిపారు. బడిఈడు పిల్లలందరూ పాఠశాలలో చేరి విద్యాభ్యాసాన్ని పూర్తి చేసుకోవాలని ప్రభుత్వ పాఠశాలలో గుణాత్మక విద్య అందించబ డుతుందని, ప్రభుత్వం పాఠశాలలో వివిధ రకాల కార్యక్రమాలు, సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించుటకు మన ఊరు-మనబడి కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చాంద్‌పాషా తెలిపారు. బుధవారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, మణికొండలో 32మంది విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించి ఒకటవ తరగతిలో చేర్చుకొని విద్యాభ్యాసాన్ని అధికా రికంగా ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు, పాఠ్య పుస్తకాలు వర్క్‌బుక్కులు, పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం, దుస్తులు, గ్రంథాలయ పుస్తకాలు తదితర సౌకర్యాలను కల్పిస్తున్నామని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్.వెంకటేష్, ఎం.నాగిరెడ్డి, విజ యభాస్కర్ రెడ్డి, శ్యాంబాబు, కవితాదేవి, గాయత్రిబీ అంగన్వాడీ టీచర్లు కృష్ణ వేణి, లక్ష్మమ్మ, చెన్నమ్మ, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

బైక్ అదుపుతప్పి యువకుడికి గాయాలు

నవ తెలంగాణ- మిడ్జిల్

బైక్ అదుపుతప్పి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు భాస్కర్‌కి తీవ్ర గాయాలైన సంఘటన మండల కేంద్రంలోని సంగమేశ్వర గ్రామీణ బ్యాంక్ ఎదుట జడ్చర్ల కల్వకుర్తి ప్రధాన రహదారిపై చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. మండల కేంద్రానికి చెందిన భాస్కర్ తన బైక్‌పై మండల కేంద్రానికి వస్తుండగా జడ్చర్ల కల్వకుర్తి ప్రధాన రహదారిపై డివైడర్‌ను బైక్ అదుపుతప్పి ఢీకొ ట్టడంతో తీవ్ర గాయాలైయ్యాయి. వెంటనే స్థానికులు 108 వాహనంలో జడ్చర్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

బొడ్రాయి ప్రతిష్టాపనలో ఎమ్మెల్యే

బాలానగర్: మండల పరిధిలోని కేతిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ గౌలిగూడలో బుధవారం బొడ్రాయి ప్రతిష్టాపనలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఆయనతోపాటు రాష్ట్ర గిరిజన నాయకుడు గ్రామ మాజీ సర్పంచ్ జర్పుల లక్ష్మణ్‌నాయక్, వెంకట్‌రెడ్డి, నర్సింహులు, యాదయ్య శంకరయ్యగౌడ్ ఉన్నారు.

సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మిడ్జిల్

గిరిజన సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని, గిరిజన నిరుద్యోగులకు ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. మండలంలోని పెద్దగుడ్లతాండాకు చెందిన తిరుపతి నాయక్ మంజూరైన ట్రాక్టర్‌ను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ గిరిజన సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తున్నారని తాండాలను ప్రత్యేక గ్రామ పంచాయ తీలుగా ఏర్పాటుచేసి తండాల అభివృద్ధికి ప్రభుత్వం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ కొడుగల్ యాదయ్య, ఎంపీపీ సుదర్శన్, బీఆర్ ఎస్ జిల్లా నాయకులు మన్యం సుధాబాల్‌రెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు జంగారెడ్డి, బీఆర్ఎస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్, భాస్కర్ నాయక్, కాడయ్య, బీరయ్య, భాస్కరాచారి, అయ్యప్పరెడ్డి పాల్గొన్నారు.



రాష్ట్రం ఏర్పడిన తర్వాతే వైద్యరంగంలో పురోగతి

- డా. మంత్రి శ్రీనివాస్ గౌడ్



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతే వైద్య రంగంలో పురోగతి సాధ్యమైందని, మహబూబ్ నగర్ లాంటి పట్టణాలకు సూపర్‌స్పెషాలిటీ వైద్యం అందుబాటులోకి వస్తోందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, యువజన సర్వీసులు, సాంస్కృతిక పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. రాష్ట్రంలో మొట్టమొదటి మెడికల్ కళాశాల మనదేన ని ఆయన అన్నారు. బుధవారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో స్థానిక శిల్పారామంలో వైద్యఆరోగ్య దినోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్ర మాన్ని ప్రారంభించారు. తెలంగాణ రా ష్ట్రం వైద్య ఆరోగ్యరంగంలో సాధించిన ప్రగతిపై ప్రదర్శించిన డాక్యు మెంటరీలను మంత్రి సహా మిగతా అతిథులు తిలకించారు. వైద్య ఆరోగ్యశాఖకు చెందిన బ్రోచర్లను మంత్రి విడుదల చేశారు. గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. అత్యుత్తమ వైద్యసేవలు అం దించిన వైద్యులు, సిబ్బందిని ప్రశంసా పత్రాలతో సత్కరించారు. కళాశాల ఏర్పా టుకు ముందే స్థలం సిద్ధం చేసి కళాశాల సాధించినట్లు మంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. మెడికల్ కళాశాల ఏర్పాటు తర్వాత ఒక్క ఎంబీబీఎస్ బ్యాచ్ పూర్తికాకముందే పీజీ సీట్లు సాధించిన మొదటి మెడికల్ కళాశాల మనదని అన్నారు. ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో అద్భుతమైన సూపర్‌స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులోకి తీసు కొచ్చామన్నారు. అప్పుడు సింగిల్ డిజిట్ లో వైద్యులు, సిబ్బంది ఉండేవారని.. ఇప్పుడు వైద్యులు, ఫార్మసిస్టులు, నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఇతర సిబ్బందిని పెద్ద ఎత్తున నియమించామన్నారు. తెలంగాణకు ముందు ముగ్గురు ఫార్మసిస్టులు ఉంటే ఇప్పుడు 38మంది, నలుగురు ల్యాబ్ టెక్నీషియన్లు ఉంటే ఇప్పుడు 40 మంది, 30మంది నర్సులు ఉంటే ఇప్పుడు 280మంది, 30మంది సిబ్బంది ఉంటే 250 మందిని నియమించామన్నారు. తెలంగాణకు ముందు ఒక్క ఐసీ యూ, ఆక్సిజన్ పడక ఉండేది కాదని ఇప్పుడు వంద ఐసీయూ పడకలు, 500 ఆక్సిజన్ పడకలు, రెండు ఆక్సిజన్ ఉత్పత్తి చేసే యూనిట్లను ఏర్పాటు చేశామన్నారు. కరోనా సమయంలో హైదరాబాద్ నుంచి రోగులు మహబూబ్‌నగర్ వచ్చి వైద్య సేవలు పొందారని గుర్తు చేశారు. చావు బతుకులో ఉన్నవారికి అత్యుత్తమవైద్య సేవలు అందించి బతికించిన ఘనత మనదన్నారు. ఆరోగ్యశ్రీ కోసం రూ 140 కోట్లు, సీఎంఆర్ఎఫ్ కోసం రూ.23 కోట్లు ఖర్చు చేశామన్నారు. వచ్చే ఏడాది లోపు 1000 పడగల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ప్రారం భిం చుకుంటామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, కలెక్టర్ జి రవి నాయక్, గ్రంథాలయాల సంస్థ జిల్లా అధ్యక్షుడు రాజేశ్వర్ గౌడ్, ముడా చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్‌చైర్మన్ కేసీ నర్సిం హులు, ము న్సిపల్ వైస్ చైర్మన్ గణేష్, ఎంపీపీ సుధాశ్రీ, జిల్లా వైద్యాధికారి డా. కృష్ణ, మెడికల్ కళాశాల డైరెక్టర్ డా. రమేష్, జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. రాంకిషన్, డిప్యూటీ సూపరింటెండెంట్ డా జీవన్, వెటర్నరీ జాయింట్ డైరెక్టర్ మధుసూదన్‌గౌడ్, డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో డా. భాస్కర్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ స్వరాజ్యలక్ష్మి, వైద్యాధికారులు డా. శశికాంత్, డా. రఫిక్, డా. ప్రగతి, డా మోతీలాల్, డా. స్వప్న, డా. రాధ, జీజీహెచ్ సభ్యులు సత్యం యాదవ్, లక్ష్మి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

సురవరం జీవిత చరిత్రను నాటకంగా ప్రజల్లోకి తీసుకుపోయాం

సమాజంలో రుగ్మతలను ఎత్తి చూపుతూ, దోపిడీ వ్యవస్థను రూపుమాపే శక్తి నాటకరంగానికి ఉందని అలాంటి నాటకరంగాన్ని బతికిస్తున్న వారు అభినందనీయులని మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ కొనియాడారు. బుధవారం తెలంగాణ దశాబ్దిఉత్సవాల సందర్భంగా స్థానిక మున్సిపల్ టౌన్‌హాల్‌లో ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాకారులను, కళలను ప్రోత్సహిస్తున్న వారిని ఆయన సన్మానించారు. కళారంగాన్ని బతికించాలన్న సంకల్పంతో అనేక ఏళ్లుగా నాటకలను నిర్వహించడం గొప్ప విషయం అని మంత్రి అన్నారు. నాటకాలకు ఉన్న ఔనత్యాన్ని గుర్తించి తాను సాంస్కృతిక శాఖ చేపట్టాక సురవరం ప్రతాపరెడ్డి జీవిత చరిత్ర నాటకంగా వేయించి ఆయన గొప్పతనాన్ని ప్రజలకు తెలిసేలా చేశామన్నారు. సమాజాన్ని మేల్కొల్పే శక్తి నాటకరంగానికే ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు,, సీనియర్ న్యాయవాది మనోహర్, కళాకారులు నారాయణ, ప్రభాకర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

నీట్ ఫలితాల్లో విద్యార్థి ప్రతిభ



నవతెలంగాణ -మహమ్మదాబాద్

మండల పరిధిలోని గాదిర్యాల్ గ్రామానికి చెందిన జమాల్పూర్ చిన్మయి మంగళవారం విడుదల చేసిన నీట్ ఫలితాల్లో 562 మార్కులు సాధించి జాతీ యస్థాయిలో ర్యాంకు సాధించింది. చిన్నప్పటి నుంచి కష్టపడి చదువుతూ డాక్టర్ కావాలన్న లక్ష్యంతో లక్ష్యాన్ని ఛేదించింది. ఒకటో తరగతి నుంచి 7వ తరగతి వరకు మహబూబ్నగర్‌లోని ప్రైవేట్ పాఠశాలలో విద్యాభ్యాసించారు. అనంతరం హైదరాబాదులోని శ్రీ చైతన్య లో8,9,10 తరగతి పూర్తిచేసుకుంది. ఇంటర్ శ్రీ చైతన్యలో పూర్తి చేసింది. మొదటి ప్రయత్నంలోనే నీట్ ప్రవేశ పరీక్షరాసి 562మార్కులు సాధించింది. తల్లిదండ్రులు ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. తల్లి శారదా బాయి తెలుగు ఉపాధ్యాయు రాలు, తండ్రి హరికృష్ణ తెలుగు ఉపాధ్యాయుడు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. వీరికి ఇద్దరు కూతుళ్లు గత సంవత్సరంలో పెద్ద కూతురు సోనీ.. కూడా నీట్‌లో మంచి మార్కులు సాధించింది. ఈ ఏడాది చిన్న కూతురు చిన్మయి నీట్‌లో మంచి మార్కులు సాధించి కుటుంబానికి గ్రామానికి మంచి పేరు తీసుకొచ్చారు. గాదిర్యాల్‌లో ఈ రెండు సంవత్సరాల్లో గ్రామానికి చెందిన ముగ్గురు విద్యార్థులకు నీట్‌లో మంచి మార్కులు సాధించిన సందర్భంగా కుటుంబానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

జేపీఎంసీ డ్రోన్ టెక్నాలజీ పై అవగాహన సదస్సు

- కళాశాల అధినేత కేఎస్ రవికుమార్



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

ఈనెల 19 నుంచి 23 వరకు జయప్రకాశ్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో కర్నూల్ ట్రిపుల్ ఐటీ ఆధ్వర్యంలో డ్రోన్ టెక్నాలజీ పై అవగాహన శిబిరం నిర్వహిస్తున్నట్లు కళాశాల అధినేత కేఎస్ రవికుమార్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటి సారిగా కర్నూల్ ఐఐటీ సౌజన్యంతో ఈ నెల 19 నుంచి 23 వరకు జయప్రకాష్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో డ్రోన్ టెక్నాలజీపై అవగాహన శిబిరాన్ని నిర్వహించనున్నట్లు జీపీఎన్సీఈ అధినేత కేఎస్ రవికుమార్ తెలిపారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.. రానున్న రోజుల్లో అన్నిరంగాల్లో డ్రోన్ల వినియోగం విస్తృతంగా పెరగనున్న నేపథ్యంలో తమ కళాశాలలో వందమంది విద్యార్థులకు డ్రోన్ టెక్నాలజీపై శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. భారత ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ ప్రాజెక్టును కర్నూలు ట్రిపుల్ ఐటీ వారు జేపీఎన్సీయిలో నిర్వహించాలని ముందుకు రావడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా డ్రోన్లను తయారు చేసే యూనిట్‌ను నెలకొల్పడమే కాకుండా తయారుచేసిన డ్రోన్లతో జమిస్తాపూర్, బొక్కలోనిపల్లి వేముల, చౌదర్పల్లి, ధర్మపూర్ గ్రామాలలోని రైతుల పొలాల్లో రసాయనాలను వెదజల్లడానికి డ్రోన్ టెక్నాలజీ ఉపయోగించ నున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో విశ్రాంత ఆచార్యులు జగపతిరావు, ప్రిన్సిపల్ సుజీవన్‌కుమార్, డైరెక్టర్ సందీప్‌కుమార్ తదితరులు ఉన్నారు.

నీట్ ఫలితాల్లో సత్తా చాటిన వాగ్దేవి విద్యార్థులు



నవతెలంగాణ- మహబూబ్ నగర్

నీట్ యూజీ 2023 ఫలితాలలో మహబూబ్ నగర్ కేంద్రంలోని వాగ్దేవి ఐఐటీ నీట్ అకాడమీ విద్యార్థులు సత్తా చాటారని కళాశాల డైరెక్టర్ విజేత వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం కళాశాల ఆధ్వర్యంలో టపాకాయలు కాల్చి సంబరాలు చేసుకున్నారు. అనంతరం విద్యార్థులను అభినందించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ..ఫలితాలలో కార్తికేయ 572మార్కులు, కావేరి 538 మార్కులు, మణికంఠ 514 మార్కులు, విష్ణువర్ధన్ 494 మార్కులు, స్నేహిత్ 465 మార్కులు, అనూష 418 మార్కులు, నితిన్‌నాయక్ 415 మార్కులతో మెడికల్ ర్యాంకులు సాధించడం చాలా సంతోషంగా ఉందని ఆనందాన్ని వ్యక్తంచేశారు. సాధారణ విద్యార్థులచే మెడికల్ ర్యాంకులు సాధింపజే యడం విద్యార్థుల వారి తల్లిదండ్రుల కలలను సాకారం చేయడమే ఒక అధ్యా పకుడి కర్తవ్యమని గుర్తుచేశారు. విద్యార్థులు ఇదే ప్రేరణతో కష్టపడి చదివి మహబూబ్‌నగర్ జిల్లా ఖ్యాతిని జాతీయ స్థాయిలో చాటాలని విద్యార్థులకు సూ చించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గీతాదేవి, ఐఐటీ నీట్ అకా డమీ ఇన్‌చార్జి పావని, ఎంసెట్ ఇన్‌చార్జి షాకీర్, యాజమాన్య బృందం రాఘవేంద్ర రావు, కోట్ల శివకుమార్, నాగేందర్, సతీష్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ శ్రేణులలో కలవరం

- మర్రి జనార్ధన్ రెడ్డి వ్యాపార సంస్థలపై ఐటి దాడులు
- ఎన్నికల ముందు దాడులతో బిత్తర పోతున్న అధికార పార్టీ

నవ తెలంగాణ- మహబూబ్నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మరో ఆరు నెలల్లో తెలంగాణ శాసనసభ కు ఎన్నికలు రానుండగా ప్రధాన ఎమ్మెల్యేలు ఎంపీల ఇళ్లపై ఐటి దాడులు జగడంపై బీఆర్ఎస్ శ్రేణుల్లో ప్రకంపనలు మొదలయ్యాయి. ప్రధానంగా అప్రతిహాసంగా దూసుకుపోతున్నఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి ఆస్తులపై దాడులు చేయడం చర్చనీయాంశమైంది. ముఖ్యంగా వ్యాపార సంస్థలు ఆవాసాలపై దాడి చేయడంలో కేంద్ర ప్రభుత్వ కుట్రదాగి ఉందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముందు బీజేపీకి చెందిన ఎంపీ, ఎమ్మెల్యేల ఇండ్లపై ఆస్తులపై సోదాలు చేయాలని పలువురు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. బీజేపీ ఇతర పార్టీల నాయకులను బలహీనపరచడానికే దాడులు చేస్తున్నారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. బీఆర్ఎస్ ఎంపీ, ఇద్దరు ఎమ్మెల్యేల ఇళ్లపై బుధవారం ఐటీఅధికారులు దాడులు చేశారు. ఎన్నికలు మరికొన్ని నెలల్లో ఉండగా పార్టీకి చెందిన ముగ్గురు బడా నాయకులపై ఐటీ దాడులు జరగడం బీఆర్ఎస్ శ్రేణుల్లో కలకలం సృష్టిస్తోంది.

పైళ్ల శేఖర్ రెడ్డి ఇంటిపై...

బీఆర్ఎస్ భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఇల్లు, కార్యాలయాలపై ఐటీ అధికారులు బుధవారం దాడి చేశారు. పదిహేనుకు పైగా బృందాలుగా విడిపోయిన ఐటీఅధికారులు భువనగిరిలోని ఎమ్మెల్యే నివాసంతోపాటు కొత్తపేటలోని కార్యాలయాల్లో సోదాలు చేస్తున్నారు. ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి భార్య వనితడైరెక్టర్‌గా హైదరాబాద్ కొత్తపేటలో మెయిన్ ల్యాండ్ డిజిటల్ టెక్నాలజీస్, హిట్ ల్యాండ్ టెక్నాలజీస్ సంస్థలు నడుస్తున్నాయి. దీంతోపాటు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి రియల్‌ఎస్టేట్ వ్యాపారంలో ఉన్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా గడిచిన మూడు నాలుగేళ్లుగా పన్నుచెల్లింపుల్లో అవకతవకలు జరిగినట్టుగా సమాచారం అందడంతో ఐటీ అధికారులు బుధవారం ఉదయం నుంచే దాడులు చేపట్టారు. నగదు లావాదేవీలకు సంబంధించిన డాక్యుమెంట్లను పరిశీలిస్తున్నారు. ఇప్పటికే ఐటీ అధికారుల చేతికి కొన్ని కీలక డాక్యుమెంట్లు దొరికినట్టు సమాచారం.

ఎంపీ ఇంట్లో కూడా...

ఇదిలా ఉండగా బీఆర్ఎస్ మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి నివాసంపై ఐటీ అధికారులు బుధవారం ఉదయం దాడులు చేసారు. కొండాపూర్‌లోని ఆయన ఇంటికి పొద్దున్నే చేరుకున్న ఐటీ అధికారులు కేంద్ర బలగాల బందోబస్త్ మధ్య సోదాలు చేస్తున్నారు. ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి రియల్ ఎస్టేట్ సంస్థల్లో పెట్టుబడులు పెట్టినట్టు సమాచారం.

మరో ఎమ్మెల్యే వ్యాపార సంస్థలపై..

ఇక, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డికి చెందిన వ్యాపార సంస్థ జేసీ బ్రదర్స్‌పై ఐటీ అధికారులు దాడి చేశారు. కేపీహెచ్‌బీ భాగ్యనగర్‌కాలనీలో ఉన్న దుకాణానికి వచ్చిన అధికారులు షాప్ షట్టర్లు మూసి వేయించి సోదాలు చేస్తున్నారు. వ్యాపార లావాదేవీలు, చెల్లించిన పన్ను వివరాలను సేకరిస్తున్నారు. ఇక్కడ కేంద్ర బలగాలు బందోబస్తులో ఉండటం గమనార్హం.

నవతెలంగాణ
వనపర్తి
2
గురువారం 15 జూన్ 2023

అసెంబ్లీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి : రాష్ట్ర ఎన్నికల అధికారి



వనపర్తి : త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ కలెక్టర్లను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల విభాగం అధికారులతో ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ, పోలీసు భద్రత, సి.సి. కెమెరాల ఏర్పాటు తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నూతన ఓటర్ల నమోదు వేగవంతం చేయాలన్నారు. డూప్లికేట్ ఓటర్లను తొలగించే ప్రక్రియ క్షేత్రస్థాయిలో పరిశీలించి తొలగించాలన్నారు. ఎస్సీ, ఎస్టి, ట్రాన్స్ జెండర్ ల ఓటర్ల నమోదు పై అవగాహన కల్పించాలని , ఓటర్ల జాబితా పక్కాగా నమోదు చేయాలని సూచించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ఎక్కడైనా రిటర్నింగ్ అధికారుల ఏర్పాటు, పోలీసు సిబ్బంది ద్వారా తనిఖీలు చేపట్టాలని, సీసీ కెమెరాల ఏర్పాటు, పనితీ రును పర్యవేక్షించాలని ఆయన అన్నారు. త్వరలో జరుగనున్న ఎన్నికలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, ఆర్డీఓ పద్మావతి, డీ.ఎస్.పీ ఆనంద రెడ్డి, ఎన్నికల సూపరింటెండెంట్ రమేష్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో రాజేందర్ గౌడ్ తదితరులు హాజరయ్యారు..

తెలంగాణ ప్రభుత్వ హయాంలో..

ప్రజలకు కార్పొరేట్ వైద్యం



- రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి
- వైభవంగా వైద్య ఆరోగ్య దినోత్సవం

నవతెలంగాణ - వనపర్తి

తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటయ్యాక రాష్ట్ర ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందిస్తూ, వైద్య రంగానికి పెద్దపీట వేస్తున్నదని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. బుధవారం వనపర్తి పట్టణంలోని కళ్యాణ సాయి ఫంక్షన్ హాల్ లో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో "వైద్య, ఆరోగ్య దినోత్సవ" వేడుకలకు జిల్లా కలెక్టర్ తో కలిసి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో పల్లె దవఖానాలు, పట్టణాలలో బస్తీ దవాఖానలు ఏర్పాటు చేసి జిల్లా ఆసుపత్రులను జనరల్ ఆసుపత్రులుగా మారుస్తూ వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో మెడికల్ కళాశాల, ఎం సీ హెచ్ ఏర్పాటు చేసి, వైద్య సేవలను విస్తృతం చేస్తున్నట్లు తెలిపారు. అత్యధికంగా ప్రభుత్వ ఆసుపత్రులలో డెలివరీలు చేసే విధంగా సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. వైద్య సేవలలో, పారిశుద్ధ్యం పనులలో రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచిందని అన్నారు. డబ్ల్యూహెచ్వో ఆదేశాల ద్వారా వెయ్యి మందికి ఒక డాక్టర్ చొప్పున ఉండాలని సూచించిందని, ప్రస్తుతం మన రాష్ట్రంలో 900 మందికి ఒక డాక్టర్ చొప్పున ఏర్పాటు చేయడం జరిగిందని, ఇది శుభ పరిణామం అని అన్నారు. వైద్య రంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని ఈ సందర్భంగా తెలిపారు. ప్రభుత్వం విద్య, వైద్యం, ఉపాధి రంగాలలో అనేక సేవలను అందిస్తున్నదని అన్నారు. ప్రతి నిరుపేదకు ఉచిత సేవలు అందించాలని దృఢ సంకల్పంతో ఆరోగ్యశ్రీ, కేసీఆర్ కిట్ వంటి పథకాలు అమలు చేస్తున్నదని పేర్కొన్నారు. వైద్య సేవలు అందించడంలో రష్యా, క్యూబా, స్పెయిన్ వంటి దేశాల సరసన మన దేశం చేరుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. బలవర్ధకమైన ఆహారం తీసుకున్నప్పుడే ఆరోగ్యంగా ఉంటారని, రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. గర్భిణులకు మూడు నెలల పాటు పోషకాహారాన్ని అందించేందుకు కేసీఆర్ కిట్ పథకం అమలు చేస్తున్నట్లు తెలిపారు. సేవలు అందించడంలో కేరళ, తమిళనాడు ముందు వరుసలో ఉన్నాయని, తెలంగాణ దాన్ని అధిగమించేందుకు కృషి చేస్తున్నదని అన్నారు. వనపర్తి మెడికల్ కళా శాలలో 150 మంది విద్యార్థులు మొదటి సంవత్సరంలో వైద్య విద్యను అభ్యసి స్తున్నారన్నారు. ప్రభుత్వ నిధులు, మంత్రి నిధుల ద్వారా వనపర్తి జిల్లాకు ఏడు అంబులెన్స్ సౌకర్యం





కల్పించినట్లు వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో 57 రకాల పరీక్షలను ఉచితంగా చేయడం జరుగుతున్నదని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాకు మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాల మంజూరు చేసినందుకు మంత్రికి జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. ఎం సీహెచ్ ద్వారా చిన్నపిల్లలలో వచ్చే వ్యాధులకు ప్రత్యేక డాక్టర్లచే వైద్య సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. గర్భిణీ స్త్రీలకు పోషకాహారం అందించడంలో అంగన్వాడీ కార్యకర్తల సేవలు అభినందనీయమని అన్నారు. డెలివరీల శాతం పెరిగి, మాతృ, శిశు మరణాల రేటు గణనీయంగా తగ్గిందని, దేశంలోనే మన రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. గతంలో ప్రతి నెల 200 డెలివరీలు జరిగేవి అని, ప్రస్తుతం 400కు పైగా డెలివరీలు ప్రభుత్వ ఆసుపత్రులలో జరుగుతున్నాయని ఆయన అన్నారు. గతంలో 30 శాతంగా ఉన్న డెలివరీ రేటు 72 శాతానికి పెరిగిందని అన్నారు. ప్రతి మంగళవారం మహిళలకు వచ్చే శారీరక సమస్యలపై వైద్య సేవలు అందించేందుకు స్పెషలిస్ట్ డాక్టర్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జనరల్ ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంకు, డయాలసిస్ సేవలు, డయాగ్నస్టిక్ సేవలు, 57 రకాల రక్త, మూత్ర మూత్ర సంబంధిత పరీక్షలు ఉచితంగా అందించడం జరుగుతున్నదని తెలిపారు.

కరోనా లాంటి విపత్కర పరిస్థితులలో వైద్యరంగం సేవలు అభినందనీయమని కొనియాడారు. అనంతరం కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లను మంత్రి చేతుల మీదుగా ప్రారంభించారు. " మహిళ ఆరోగ్యం- ఇంటికి సౌ భాగ్యం" పోస్టర్లను కలెక్టర్ తో కలిసి మంత్రి ఆవిష్కరించారు. వైద్య ఆరోగ్య శాఖలో ఉత్తమ సేవలు అందించిన సిబ్బందికి మంత్రి ప్రశంసా పత్రాలను అంద జేశారు. అంతకుముందు వనపర్తి పట్టణంలోని జనరల్ ఆస్పత్రిలో క్యాన్సర్ డే కేర్ కీమోథెరపీ సెంటర్ ను, వయోవృద్ధుల కొరకు ఎల్డర్లి క్లినిక్, ఎన్ సి డి క్లినిక్, ధూమపానం భారీన పడిన చిన్నారులకు కౌన్సెలింగ్ ఇచ్చేందుకు డీ అడిక్షన్ కేంద్రాన్ని, బ్లడ్ డొనేషన్ క్యాంప్ లను కలెక్టర్ తో కలిసి ప్రారంభించారు. ఆసుపత్రిలో ఉన్న రోగులకు 170 మందికి మంత్రి పండ్లను పంపిణీ చేశారు. ప్రభుత్వ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, ఎం సీ హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ నరేంద్ర కుమార్, మెడికల్ కళాశాల సూపరింటెండెంట్ డాక్టర్ సునందిని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి శంకర్, డాక్టర్ రాజ్ కుమార్, జిల్లా అధికారులు, వైద్యశాఖ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా వైద్యారోగ్య దినోత్సవం

ఆత్మకూరు : తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టినవైద్య దినోత్సవాన్ని బుధవారం ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రుల్లోని రోగు లకు మందుల కిట్స్ పంపిణీచేశారు. రంగులతో ముగ్గులు వేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విక్రమ్ , అక్షయ్ కుమార్ , నజీర్ , సిబ్బంది తిరుపతమ్మమెర్సీ, సూపరింటెండెంట్ హరినారాయణ పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమిపూజ



కొత్తకోట : స్థానిక మున్సిపాలిటీలోని బైపాస్ వద్ద దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వ ర్‌రెడ్డి ఆదేశాల మేరకు.. కొత్తకోట మున్సిపల్ చైర్మన్ సుకేశిని విశ్వేశ్వర్ ఆధ్వర్యంలో బేడ బుడగ జంగం సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి బుధవారం భూమిపూజ నిర్వహించారు. దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి నిధుల నుంచి నాల్గు లక్షలు మంజూరయ్యాయని బుడగ జంగం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బేడ బుడగ జంగం వ్యవస్థాపకులు సిరిగిరి మన్యం, రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు ఎడవల్లి వీరప్ప, రాష్ట్ర కార్యదర్శి సిరిగిరి శ్రీనివాసులు, వనపర్తి జిల్లా యూత్ అధ్యక్షులు కడమంచి శేఖర్, కొత్తకోట మండల అధ్యక్షులు చెలిమిళ్ళ రాజు, టౌన్ అధ్యక్షులు.బి ఎల్లప్ప, కౌన్సిలర్ తిరుపతియ్య, నాయకులు అయ్యన్న, రవిందర్ రెడ్డి, యూత్ ప్రధాన కార్యదర్శి సిరిగిరి శ్రీరాములు, కొత్తకోట ఉపాధ్యక్షులు డీ. గణేష్ , కే శివ, సి జాంగిర్, సీ. ఎల్లప్ప,పీ. శంకర్, సి కురుమయ్య, కే భీమన్న, సీ. చిన్నరాయుడు, కులపెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొత్త ఆలోచనలతో ముందుకుసాగాలి

- ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ రాంరెడ్డి

వీపనగండ్ల : విద్యార్థులు కొత్త ఆలోచనలతో ముందుకుసాగాలని ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ రాంరెడ్డి సూచించారు. బుధవారం భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) వీపనగండ్ల మండలం కమిటీ ఆధ్వర్యంలో నూతన విద్యా సంవత్సరంలోకి అడుగుపెడుతున్న విద్యార్థిని, విద్యార్థులకు స్వాగతం పలుకుతూ డోర్ స్టికర్లను వీపనగండ్ల కళాశాల ప్రిన్సిపాల్ , ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం. ఆది విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త ఉత్తేజంతో తరగతులకు హాజరవుతున్న విద్యార్థులు ఈ ప్రపంచాన్ని మార్చాలంటే చదువు ఒక్కటే ఆయుధం అని అన్నారు. నూతన విద్యా సంవత్సరం సమస్యలతో ప్రారంభ మైందన్నారు. ప్రభుత్వాలుఅవలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలకు, నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతరేకంగా నూతన వుత్తెజంతో విద్యార్థులు పోరాటాలకు సిద్ధం కావాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.ఆది పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ఎం. రామ కృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు కుమార్, శివ, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

66సార్లు రక్తదానం



వనపర్తి : ప్రపంచ రక్తదాతల దినోత్సవ సందర్భంగా ధ్యానం ప్రవీణ్ కుమార్ 66వసారి రక్తదానం చేశారు. బచ్చు భరత్ తొమ్మిదవ సారి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, కౌన్సిలర్ వాకిటి శ్రీధర్, మార్కెట్ చైర్మన్ రమేష్ గౌడ్ అన్నయ్య, రెడ్ క్రాస్ చైర్మన్ కుద్బుద్దిన్, డాక్టర్ మురళీధర్, అమర్, నాగరాజు, టీచర్ శంకర్ గౌడ్, కొండూరు మంజుల, ఎలిశెట్టి వెంకటేష్, వజ్రాల సాయిబాబా అన్నయ్య మారం గోవింద్, మనీ, మా పెద్దబ్బాయి గౌతమ్ కుమార్ పాల్గొన్నారు.

రక్తదాత గంగబోయిన బుచ్చయ్య



పెబ్బేరు : ఇప్పటివరకు కొన్ని వందల ప్రాణాలు కాపాడిన గంగబోయిన బుచ్చయ్య. కు ఏ ఫౌండేషన్ లేదు ఏ సంస్థ లేదు. ఒకే ఒక్కడు ఎన్నో ప్రాణాల్ని కాపాడుతున్నాడు. వనపర్తి జిల్లా పరిసర ప్రాంతాలలో ఎవరికైనా రక్తం అవసరం ఉందంటే ఫస్ట్ గుర్తుకు వచ్చే వ్యక్తి అతడే పెబ్బేరు మండలం. శాఖపూర్ వై గ్రామ నివాసి అయిన గంగబోయిన బుచ్చయ్య ఎవరికైనా రక్తం కావాలని తెలిసినా వెంటనే అక్కడికి వెళ్లి క్షణాల్లో రక్తం అందించి ప్రాణ దాత అవుతాడు. ఇప్పటివరకు స్వచ్ఛందంగా 43 సార్లు రక్తదానం చేయడమే కాకుండా తన మిత్రుల ద్వారా వందల మందికి పైగా రక్తం అందించిన ఘనత గంగబోయిన బుచ్చయ్యకు దక్కింది. ఆయన వనపర్తి జిల్లా పెబ్బేరు మండల పరిసర ప్రాంత ప్రజలందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రపంచంలో ఎన్నో రకాల దానాలున్నప్పటికీ రక్తదానానికి మించిన దానం మరొకటి లేదని , డబ్బుతో సంబంధం లేకుండా చేయగలిగే సేవా కార్యక్రమం ఇదొక్కటేనని చెప్పారు.

బస్సు పాస్ కౌంటర్ ప్రారంభం

పెబ్బేరు : విద్యాసంస్థలు ప్రారంభమైన నేపథ్యంలో వనపర్తి డిపో పరిధిలోని విద్యార్థులు ఆర్టీసీ బస్సు పాస్ కోసం దరఖాస్తులు చేసుకోవాలని వనపర్తి డిపో మేనేజర్ జి పరమేశ్వరి విద్యార్థులకు సూచించారు. ఈ బస్సు పాసులుఒక సంవత్సరం నుంచి 12 సంవత్సరాలలోపు బాలురులకు 18 సంవత్సరాలలోపు బాలికలకు పదో తరగతి వరకు ఉచిత బస్ పాస్ సౌకర్యం ఆర్టీసీలో కల్పించామని తెలియజేశారు. ఈ బస్సు పాసుల కోసం రూ.50లు చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. ప్రతి రోజు బస్సుల్లో తిరిగే వ్యాపారులకు ఉద్యోగస్తులకు నెలవారి బస్సు పాసులు కూడా పొందవచ్చు అని పేర్కొన్నారు. 20 రోజుల చార్జీ ఇచ్చి నెల రోజులు బస్సులో ప్రయాణించవచ్చునని తెలిపారు. వనపర్తి డిపో పరిధిలోని పెబ్బేర్, కొత్తకోట, వనపర్తి బస్టాండ్లలో బస్సు పాస్ కౌంటర్లు లో సంప్రదించాలని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు విద్యార్థులు వినియోగించగలరని డిపో మేనేజర్ కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ చంద్రమౌళి ,అలివేలమ్మ , బస్సు పాస్ కౌంటర్ ఇన్‌చార్జి తదితరులు పాల్గొన్నారు.



నీట్‌లో విద్యార్థుల ప్రతిభ

ఆత్మకూరు: అమరచింత పట్టణంలో జాతీయస్థాయిలో వైద్య విద్య విధాన పరిషత్ ప్రవేశ పరీక్ష విభాగంలో నీట్ ఫలితాల్లో అమరచింత పట్టణానికి చెందిన కురువ అఖిల (527) తండ్రి కురువ శ్రీనివాసులు, దేవరకొండ అరుణ్ (467) తండ్రి దేవరకొండ మోహన్ , దిడ్డి శ్రీ వర్షిని(427)తండ్రి డిడ్డి విజయకుమార్ ,ఎస్ వినీత్ (419)తండ్రీ కురుమన్న,(చిన్న) కావలి అరవింద్ (411) తండ్రి కావలి శ్రీనివాసులు, తెలుగు అక్షయ్ కుమార్ (411)తండ్రి తెలుగు శ్రీనివాసులు, ఎస్ నికిత (409) నీట్ పరీక్షలో ప్రతిభ కనబర్చారు.

కార్మికులు వైద్య పరీక్షలు చేసుకోవాలి

- జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నిక్సన్



కొత్తకోట : భవన నిర్మాణ కార్మికులు విధిగా వైద్య పరీక్షలు చేసుకోవాలని భవన నిర్మాణ తాపీ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నిక్సన్ పేర్కొన్నారు. బుధవారం కొత్తకోట మండలంలోని భూత్పూర్ గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ తాపీ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ద్వారా భవన నిర్మాణ కార్మికులకు వైద్య శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాలోని భవన నిర్మాణ కార్మికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భవన నిర్మాణ కార్మికులు ఇన్సూరెన్స్ కార్డు పొందిన వారందరూ కూడా వైద్య పరీక్షలు చేసుకోవాలని కోరారు. బీపీ, షుగరు , కంటి పరీక్షలు, రక్త పరీక్షలు తదితర పరీక్షలను చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్ట ర్లు మురళి, కిషోర్, శ్వేత, మొహీద్, అశ్విని, సాదిక్, శ్రావణి, గణపతి, భవన నిర్మాణ తాపీ కార్మిక సంఘం నాయకులు ఎం రాములు, ఎం మొగలయ్య, జీ. ఆంజనేయులు, బీ. ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

అడహక్ కమిటీ ఎన్నిక

వనపర్తి : వనపర్తి జిల్లా మత్స్య సహకార సంఘం ఏర్పాటుకోసం వనపర్తి మండల పరిధిలోని నాగవరం రైతు వేదికలో బుధవారం రైతులతో సమావేశం చేసి ఆడాక్ కమిటీని ఎన్నుకోవడం జరిగిందని జిల్లా మత్స్యశాఖ అధికారి ఎస్ ఏ రెహమాన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆడాక్ కమిటీకి కుట్ట బాలరాజునుచీఫ్ ప్రమోటర్గా ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. కమిటీ ప్రమోటర్లుగా ఏ కృష్ణయ్య, సి.శేఖర్, బి.బాలరాజ్, యు.నాగేంద్ర, బి.కృష్ణయ్య ఎస్. బీచ్చల్లి, ఎస్. మనోహర్, టీ కాశన్న ఎస్ రంగస్వామి, ఎం సురేందర్ బాబు లు ప్రమోటర్లుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, వివిధ సంఘాల అధ్యక్షులు మత్స్యశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మండల సమావేశం వాయిదా

పెబ్బేరు : ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి మూడు మాసాలకు ఒకసారి జరిగే మండల సర్వసభ్య సమావేశం కోరం లేకపోవడంతో బుధవారం వాయిదా పడింది. ఎంపీపీ శైలజ కురుమూర్తి అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల సర్వసభ్య సమావేశానికి ఎంపీటీసీ సభ్యులు హాజరు కాకపోవడంతో చేసేది ఏమీ లేక సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ఎంపీపీ ప్రకటించారు.

ఉత్తమ అవార్డు గ్రహితకు ఘన సన్మానం



కొత్తకోట : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అజ్జకొలు గ్రామానికి చెందిన అశోక్ కుమార్ గౌడ్ కు హెల్త్ డిపార్ట్మెంట్ లో ఉత్తమ అవార్డు రావడం పట్ల బుధవారం దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఎలాంటి అవార్డులు మరెన్నో పొందుకోవలని ఎమ్మెల్యే ఆల ఆకాక్షించారు. ముందుగా వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుంత మౌనిక, సీడీసీ చైర్మన్ చెన్నకేశవ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, మాజీ జడ్పీటీసీ విశ్వేశ్వర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలనారాయణ, కౌన్సిలర్లు ఖజమైనోద్దీన్, తిరుపతయ్య, రామ్మోహన్ రెడ్డి, నాయకులు వసీం, వహీద్,సుభాష్,శంకర్ యాదవ్, యాదగిరి, వినోద్, తిరుపతన్నగౌడ్ పాల్గొన్నారు.

ఫిజియో తెరఫీ సేవలను వినియోగించుకోవాలి

- మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



వనపర్తి : మండల, జిల్లా కేంద్రాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రారంభించిన ఫిజియోథెరపీ సెంటర్లను రోగులు వైద్య సేవలను వినియోగించుకోవాలని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. బుధవారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా వైద్య ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రత్యేకించి ఎన్సీడీ కార్యక్రమం కింద జాతీయ వయోవృద్ధుల సంక్షేమ కార్యక్రమం (నేషనల్ ప్రోగ్రామ్ ఫర్ హెల్త్ కేర్ ఎల్డర్లి)నకు సంబంధించి ఫిజియోథెరపీ క్లినిక్ ను మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవిశంకర్, జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ నరేంద్ర కుమార్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సునందిని, సూపరిండెంట్ డాక్టర్ రాజకుమార్లతో కలిసి ప్రారంభించారు. ప్రతి గురువారం పిఎస్సీ స్థాయిలో సంవత్సరాల వయసు పైబడిన వారికి ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించి ఇక్కడ నుంచి అవసరమైన వారిని డిస్టిక్ హాస్పిటల్ కు ఫిజియోథెరపీ కోసం పంపిస్తారని మంత్రి తెలిపారు. ఇక్కడ ఉన్న ఫిజియోథెరపిస్ట్ వారి అవసరం ప్రాధాన్యతను బట్టి ఫిజియోథెరపీ సేవలను పూర్తి స్వస్థతకు చేరుకునే వరకు కొనసాగిస్తారని చెప్పారు. దీనివలన రోగులకు ఫిజియోథెరపీతో పాటు మెరుగైన ఆత్మ విశ్వాసాన్ని కలిగిస్తారు. ప్రధానంగా 30 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరికి పీహెచ్సి స్థాయిలలో బీపీ, షుగర్ కంట్రోల్ కానటువంటి రోగులను డిస్టిక్ ఎన్సిడీ సెల్ కు పంపిస్తారని తెలిపారు. జనరల్ ఫిజీషియన్ ద్వారా వారికి బీపీ షుగర్ మందులను డోసులను సర్దుబాటు చేస్తారన్నారు. ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నవారిని తెర్షరీ ఆరోగ్య కేంద్రానికి పంపిస్తారన్నారు. క్యాన్సర్ డేకేర్ కీమోథెరపీ సెంటర్, తెలంగాణ రాష్ట్రంలో ఐదు జిల్లాల్లో పైలెట్ ప్రాజెక్టుగా క్యాన్సర్ డే కేర్ కిమోథెరపీ సెంటర్లను ప్రారంభించినట్లు తెలిపారు. వనపర్తి లోను ప్రారంభించుకోవడం సంతోషించదగ్గ విషయం అన్నారు. ఇందులో మొదటగా క్యాన్సర్ ను గుర్తించినటువంటి రోగులకు క్యాన్సర్ ఆసుపత్రిలో లోడింగ్ డోసును క్యాన్సర్ ఆస్పత్రిలో నిర్ణయించి తదుపరి కీమో మోతాదులను డీకేర్ కీమోథెరపీ సెంటర్లో ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇది గవర్నమెంట్ జనరల్ ఆస్పత్రి వనపర్తి లో ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందులో ఐదు బెడ్లకు అనుమతికలదని వైద్యుని డిస్క్రిప్షన్ మేరకు రిజిస్టర్ చేసుకున్నటువంటి పేషంట్లకు వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. ఈ డెకర్ క్యాన్సర్ కీమోతెరపి వార్డు వలన క్యాన్సర్ రోగులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని, ప్రయాసలు తప్పడమే కాకుండా నాణ్యమైనటువంటి వైద్య సేవలు లభిస్తాయని, ఇవి రోగులకు ఎంత సౌకర్యంగా ఉంటుందని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి శంకర్ అన్నారు. క్యాన్సర్ డేకేర్ కీమోథెరపీ సెంటర్, తెలంగాణ రాష్ట్రం లో ఐదు జిల్లాలలో పైలెట్ ప్రాజెక్టుగా క్యాన్సర్ డే కేర్ కి మోథెరపీ సెంటర్లను ప్రారంభించామన్నారు. ఇందులో మొదటగా క్యాన్సర్ ను గుర్తించినటువంటి రోగులకు క్యాన్సర్ ఆసుపత్రిలో లోడింగ్ దోసును క్యాన్సర్ ఆస్పత్రిలో నిర్ణయించి తదుపరి కీమో మోతాదులను డీకేర్ కీమోథెరపీ సెంటర్లో ఇస్తారని తెలిపారు. ఇది గవర్నమెంట్ జనరల్ ఆస్పత్రి వనపర్తి లో ఉచితంగా ఇస్తారని తెలిపారు. ఇందులో ఐదు బెడ్లకు అనుమతికలదని వైద్యుని డిస్క్రిప్షన్ మేరకు రిజిస్టర్ చేసుకున్నటువంటి పేషంట్లకు వైద్య సేవలు అందిస్తామని తెలిపారు.

జీవో నెంబర్ 19 వెంటనే రద్దు చేయాలి



కొత్తకోట : జీవో నెంబర్ 19 వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ డిమాండ్ చేశారు. బుధవారం కొత్తకోట మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడీలు జీపు జాత కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్ల విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం ఐసీడీఎస్ ప్రాజెక్టును నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ప్రశ్నించకుండా కేంద్ర నికి వత్తాసు పలుకుతుందని అన్నారు. నీతి అయోగ్ మీటింగ్‌కు స్వయంగా ముఖ్యమంత్రి హాజరై ఐసీడీఎస్‌లో మార్పులను ఆమోదించి సంతకం చేసి జీవో నెంబర్ 19 విడుదల చేసిందని ఆరోపించారు. నగదు బదిలీ పోస్ట్ ఆఫీస్‌ల ద్వారా ఫుడ్ ప్యాకెట్లు సరఫరా కూడా రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించడంతో అంగన్వాడీ కేంద్రాల మూసివేతకు మార్గం ప్రయత్నిస్తున్నారని అన్నారు. అంగన్వాడీ టీచర్ రిటైర్మెంట్ వయసు 60 సంవత్సరాలుగా నిర్ణయించి వారికి రూ.60 వేలు హెల్పర్లకు మినీ వర్కర్స్కు రూ. 30 వేలు గుండు గుత్తగా చెల్లిస్తామని ఏకపక్షంగా నిర్ణయిస్తూ జీవో నెంబర్ 19 విడుదల చేయడం దుర్మార్గం అని ఆరోపించారు. అంగన్వాడీలకు పీఎఫ్, గ్రాట్యువిటీ , ఈఎస్ఐలు లేవు అందుకని ఈ జీవోను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ టీచర్లకు మూడు లక్షలు, హెల్పర్స్‌కు, మినీ వర్కర్స్‌కు రెండు లక్షలు, రిటైర్మెంట్ బెనిఫిట్ చెల్లించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ టీచర్లను మూడో తరగతి హెల్పర్లను, నాలుగో తరగతి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. కనీస వేతనం రూ. 18వేలు అమలు చేయాలని కోరారు. జీఓ నెంబర్ 14ను సవరించి అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఎండాకాలంలో ప్రభుత్వ పాఠశాలలతో సమానంగా అంగన్వాడీ కేంద్రాలకు ఒంటిపూట బడి నిర్వహణకు అనుమతి వ్వాలన్నారు. మూడు నుంచి ఆరు సంవత్సరాల వయసు పిల్లలను అంగన్వాడీ కేంద్రాల వైపు ఆకర్షించడానికి యూనిఫామ్ ఎ బొమ్మలు తదితర వాటిని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సావిత్రి, ప్రసన్న, దీనా, తస్లీం, కళావతి, సువర్ణ, మమత, పార్వతి, భాగ్యమ్మ కృష్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు కనీస వేతనాలు అమలు చేయాలి

- జిల్లా అధ్యక్షులు ఎస్ రాజు

వనపర్తి : ఉపాధి హామీ చట్టంలో పనిచేస్తున్న కూలీలకు కనీస వేతనాలు అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తిజిల్లా అధ్యక్షులు ఎస్ రాజు డిమాండ్ చేశారు. బుధవారం వనపర్తి జిల్లా మదనాపురం మండలం నేల్విడి తండాకు చెందిన ఉపాధి కూలీలతో ఆయన మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టంలో పని చేస్తున్న కూలీలకు కనీస వసతులు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని, కూలీలకు ప్రతి 15 రోజులకోసారి కూలీ డబ్బులు చెల్లించాలన్నారు. రోజు కూలి రూ.600 రూపాయలు ఇవ్వాలని, సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఈ చట్టాన్ని నీరుగార్చేందుకు తీవ్రంగా ప్రయత్నం చేస్తుందన్నారు. ఈ విధానాలను కూలీలు, పేదలంతా ఐక్యంగా తిప్పి కొట్టాలని, ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకునేటందుకు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేపట్టే పోరాటంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.





సీఎం సహాయనిధి పేదలకు వరం..



నవ తెలంగాణ- వెల్దండ

సీఎం సహాయనిధి పేద ప్రజలకు వరం లాంటిదని సింగల్ విండో వైస్ చైర్మన్ సంజీవ్ కుమార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని కమటోని పల్లి గ్రామానికి చెందిన శ్రీ రాములుకు రూ. 47 వేల ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కును గ్రామ సర్పంచ్ రామ కృష్ణ తో కలసి అందజేశా రు. ఈ సందర్భంగా సంజీవ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. పేద ప్రజల ఆరోగ్య రక్షణ కోసం సీఎం సహాయ నిధి ద్వారా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయ ణరెడ్డి ఆర్థిక సహాయం అందజేయడానికి కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో హరి కిషన్, రాజ శేఖర్, రాజు యాదవ్, నారాయణ, రామకోటి, బీసాల్య నాయక్ , బాబా తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ -అచ్చంపేట

మండల పరిధిలోని చెన్నారం గ్రామానికి చెందిన గుడ్డటి ఆంజనేయులు కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో పోయారు. విషయం తెలుసుకున్న టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ మోపతయ్య బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. రూ.5 వేలు ఆర్థిక సహాయం అందించారు. వారి పిల్లల చదువుకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఎమ్మార్పీఎస్ నేతలు మహేష్, ప్రవీణ్ తెదేపా నేతలు సంఘం ఎట్టయ్య, విజయ్, అశోక్ ఉన్నారు.

చదువుతోనే సమాజంలో గౌరవం



నవతెలంగాణ- బిజినేపల్లి

మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాలెంలో పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్ హాజరై విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మా ట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణ అంకితభావంతో చదువుకుంటే సమా జంలో గౌరవం లభిస్తుందన్నారు. ప్రభుత్వం కల్పించే సదుపాయాలు ఉచిత పాఠ్య పుస్తకాలు నోటు పుస్తకాలు, డిజిటల్ బోధనను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోవిందులావణ్య, ఉపసర్పంచ్ రాములు, చైర్మన్ రాజు, రామకృష్ణ, ఉపాధ్యాయులు చంద్రమోహన్‌రెడ్డి, రాజు, సుదర్శన్, కాజా దేదీప్య తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



ఉప్పునుంతల: మండలం పరిధిలో వెల్టూర్ గ్రామానికి చెందిన కలకొండ బలస్వామి (51)కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం సాయంత్రం మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సి.వంశీకృష్ణ బుధవారం వారి నివాసానికి వెళ్లి మృత దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయనతోపాటు ఎంపీటీసీ రంగారెడ్డి, సీనియర్ నాయకులు భాస్కర్‌రెడ్డి, ఉస్సేను, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు రాజ మౌళి, ప్రహలదు, కృష్ణ, బల్‌రాం తదితరులు ఉన్నారు.

సామూహిక అక్షరాభ్యాసం



నవతెలంగాణ -తాడూర్

మండల పరిధిలోని యాదిరెడ్డిపల్లి, అంతారం, ఐతోల్, చల్లతిరుమ లాపూర్, మేడిపూర్, అల్లాపూర్‌లతోపాటు మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం సామూహిక అక్షరాభ్యాసం నిర్వహి చా రు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మా ట్లాడుతూ.. విద్యార్థులు మొదటి దశలో జరిగే కార్యక్రమాన్ని నేటితో విద్యార్థులు విద్యను నేర్చుకొని తమ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా సుశీల



అచ్చంపేట : మండల పరిధిలోని బోల్గేట్పల్ గ్రామపంచాయతీకి చెందిన సుశీలను మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నియమిస్తూ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రోహిణి బుధవారం ప్రకటించారు. సుశీల గత 15 ఏళ్లుగా కాంగ్రెస్‌లో క్రియాశీల కార్యకర్తగా పనిచేశారు. తనపై నమ్మకంతో అధ్యక్షులుగా ఎంపిక చేసినందుకు బాధ్యతగా పనిచేస్తానని కృతజ్ఞతలు తెలిపారు

నీట్‌లో ప్రతిభ కనబరిచిన గిరిజన విద్యార్థి చంద్రవంశీ



నవ తెలంగాణ -వెల్దండ

మండలంలోని కేస్లి తండాకు చెందిన గిరిజన విద్యార్థి మేఘావత్ చం ద్రవంశీ నీట్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. కెస్లి తాండకు చెందిన కౌ సల్య, లక్ష్మణ్ నాయక్ దంపతుల కుమారుడు చంద్రవంశీ బుధవారం వెలు వడిన నీట్‌పరీక్ష ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో1754 ర్యాంకు సాధించాడు. మా రుమూల తండాకు చెందిన చంద్రవంశీ ఉత్తమ ర్యాంక్ సాధించడంపై తల్లిదండ్రులు, స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థిని అభినందించారు.

బీరప్ప ఆలయ నిర్మాణానికి భూమిపూజ



నవ తెలంగాణ- వెల్దండ

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమీపంలో కురుమ కులస్తుల దైవమైన బీరప్ప దేవాలయ నిర్మాణానికి బుధవారం ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కురుమ కులస్తులు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు స్వాగతం పలికారు. దేవాలయ నిర్మా ణానికి కులస్తులందరూ ఐక్యంగా ఉండి దేవాలయాన్ని నిర్మించుకోవాలని సూచించారు. ఆలయ అభివృద్ధికి కృషిచేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చిందం కృష్ణయ్య, నెంట తంబల్, జంగయ్య, వెంకటయ్య, రామకృష్ణ, కుమార్, సుధ కృష్ణ రాములు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యం

- జెడ్పీచైర్‌పర్సన్ శాంతకుమారి

నవతెలంగాణ -కందనూలు

ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యం అందుతున్నాయని, రాష్ట్రంలో సీఎం కేసీఆర్ కార్పొరేట్ తరహాలో ప్రజలకు వైద్యం అందించేందుకు వైద్య రంగానికి పెద్దపీట వేశారని జెడ్పీచైర్‌పర్సన్ శాంతకుమారి అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం మెడికల్ కళాశాలలో ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంరతం కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్‌తో కలిసి ఆరోగ్యమహిళా కేంద్రాన్నిప్రారంభించారు. అనంతరం మెడికల్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ప్రసంగించారు. తెలంగాణ ఏర్పడక ముందు ఇతర ప్రభుత్వాలు దాదాపు 60 సంవత్సరాలు పాలించినప్పటికిని ప్రభుత్వ దవాఖానకు వెళితే సరైన సదుపాయాలు, డాక్టర్లు లేక వైద్యం అందేది కాదన్నారు. తెలంగాణ ఏర్పడి ప్రభుత్వం వచ్చాక విద్యా వైద్యానికి పెద్దపీట వేసి మంచి చదువులతోపాటు మారుమూల గ్రామాల్లో సైతం అన్ని వైద్యసదుపా యాలు అందిస్తూ ప్రజలకు సేవలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్ మా ట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు పూర్తయి పదోసంవత్సరంలో అడుగిడుతున్న నేపథ్యంలో తొమ్మిది సంవత్సరాల్లో వైద్యరంగంలో మౌలిక సదుపాయాలు అందిస్తున్న సేవలు, సాధించిన విజయాలపై సంబురాలు చేసుకుంటున్నా మని తెలిపారు. ప్రస్తుతం సాధించిన ప్రగతిలో వైద్య సిబ్బంది



ప్రతిఒక్కరి కృషి ఇమిడి ఉందని అభినందించారు. అనంతరం ఆయా విభాగాల్లో ఉత్తమ సేవలు అందించిన వైద్య సిబ్బందికి ప్రశంసా పత్రాలు, మేమొంటోలతో సత్కరించారు. గర్భిణులకు న్యూట్రిషన్‌కిట్లు, ఆశా, ఎఎన్‌ఎంలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యఆరోగ్య అధికారి డా. సుధాకర్‌లాల్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ గౌసియా, ఆస్పత్రి సూపరంటెండెంట్ డా. రఘు, ఆర్‌ఎంవో డా. దశరథం, డాక్టర్లు, ఆశాలు, ఏఎన్‌ఎంలు, లబ్దిదారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని దీక్ష

నవతెలంగాణ -అచ్చంపేట

జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ.. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బుధవారం అమరవీరుల స్థూపం ముందు దీక్ష నిర్వహించారు. సందర్భంగా జిల్లా అధ్యక్షులు రామచంద్రం , కార్యదర్శి కాలూరీ శ్రీను మాట్లాడారు.. గత 20, 30 ఏళ్లుగా పత్రిక రంగంలో జర్నలిస్టులు పనిచేస్తున్నారు. సుదీర్ఘకాలంగా ఇల్లు, ఇళ్ల స్థలాలివ్వాలని ప్రభుత్వానికి వినతిపత్రాలు ఇచ్చిన పట్టించుకోవడం లేదన్నారు. జర్నలిస్టులకు ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు వెల్లడించినప్పటికీ తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్టులను విస్మరిస్తుందన్నారు. దశాబ్ది ఉత్సవాలు ప్రభుత్వం ఆర్భాటంగా నిర్వహిస్తుంది. అన్ని శాఖలలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రచారం చేస్తుంది. అధికారులకు సన్మానం చేస్తున్నారు. కానీ తెలంగాణ రాష్ట్ర సాధనలో జర్నలిస్టుల కృషిని ప్రభుత్వం మర్చిపోయిందన్నారు. సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్టులను, ఉద్యమంలో పాల్గొన్న జర్నలిస్టులకు సన్మానం, గౌరవ భృతిఇవ్వాలి, సీనియర్ జర్నలిస్టులకు పింఛన్‌సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ ఆసుపత్రిలో హెల్త్ కారులు అమలయ్యే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. జర్నలిస్టుల దీక్షకు సంఘీభావం పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆధ్వర్యంలో చేస్తున్న దీక్షకు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ వంశీకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, హరిచంద్ర, మహబూబ్ అలీ, బీజేపీ నాయకులు సతీష్ మాదిగ, మంగ్యనాయక్, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్ దేశ్యానాయక్, మండల కార్యదర్శి ఎస్ మల్లేష్, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి శంకర్‌నాయక్, దీక్షకు సంపూర్ణ మద్దతు తెలిపారు. న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షలో టీడబ్ల్యూజేఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు దుమర్ల భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షుడు పందిరి శ్రీధర్, మల్లికార్జున్ జర్నలిస్టులు శ్రీశైలం, బాలకృష్ణ, సైదులు, లక్ష్మణ్, చంద్రశేఖర్, స్వామి నారాయణరావు తదితరులు ఉన్నారు.



కేసీఆర్, ఎమ్మెల్సీ కసిరెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం

నవ తెలంగాణ -వెల్దండ

కెఎల్ ఐ డి 82 కావలః నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతు లకు నష్ట పరిహారం ఖాతాలలో జమ అయినా సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ , ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి చిత్రపటాలకు రైతులు బుధవారం క్షీరాభిషేకం నిర్వహించారు. కేఎల్ఐ డి 82 కాల్వ నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోయిన రైతులకు బుధవారం నష్టపరిహారం వారి ఖాతాలలో జమ అయ్యాయి. ఈ సందర్భంగా రైతులు మండల కేంద్రంలో సీఎంకేసీఆర్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారా యణరెడ్డిలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ 5 సంవత్సరాల క్రితం కాలువ నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోయి నానా ఇబ్బందులు పడ్డామని అన్నారు. నష్టపరిహారం మంజూరు చేయించిన ఎమ్మెల్సీకి జీవితాంతం రుణపడి ఉంటామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దండ రైతులు శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, యాదయ్య, కాళ్లబాలస్వామి, దేవేందర్, శ్రీను, వెంకటయ్య, లక్ష్మయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన ఎన్వీ ఫౌండేషన్

నవతెలంగాణ- కోడేరు

మండలంలోని జనుంపల్లి గ్రామానికి చెందిన జక్కుల నాగయ్య కురు వమ్మ ఆహ్వానం మేరకు వారి కుమారుడు రమేష్, మానస వివాహ వేడుకకు ఎన్వీ ఫౌండేషన్ చైర్మన్ నక్క వేణుగోపాల్‌యాదవ్ హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా తెల్లరాళ్లపల్లి గ్రామానికి చెందిన గోపాల కృష్ణయాదవ్ ఆహ్వానం మేరకు వారి కుమారుడి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



భూ నిర్వాసితుల నష్టపరిహారం అందడం తమ కృషి ఫలితమే..

- ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

నవతెలంగాణ -వెల్దండ

కే ఎల్‌ఐడి 82 భూ నిర్వాసితుల నష్టపరిహారం కోసం రాష్ట్ర ముఖ్య మంత్రితో పలుమార్లు కలిసి విన్నవించడం ద్వారానే మన ప్రాంత రైతులందరికీ నష్టప రిహారం అందిందని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసినసమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కరోనాతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందుల కారణంగా పరిహారం ఆలస్యమైన ప్రతి రైతుకు నష్టపరి హారాన్ని అందించామన్నారు. రైతన్న సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎల్లవేళలా కృషి చేస్తుందన్నారు. కేఎల్ఐ కాల్వ పెండింగ్ పనులు పూర్తిచేసి చివరి ఆయకట్టు వరకు సాగునీటిని అందించే బాధ్యత తీసుకొని కాలువ నిర్మాణం పూర్తి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. త్వరలో నాగిళ్ల నుంచి కల్వకుర్తి మండలం జంగారెడ్డిపల్లి వరకు పాదయాత్ర నిర్వహిస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. బుదవారం సైతం వెల్దండ మండలానికి చెందిన రైతులకు 13 కోట్ల రూపాయలు ఖాతాలలో జమా అయినట్లు తెలిపారు. వివిధ రకాల కారణాలతో నష్టపరిహారం అందని రైతులు వెంటనే తాసిల్దార్ కార్యాలయంలో కలవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సమావేశంలో సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, అనంతరెడ్డి, జైపాల్‌నాయక్, గోపాల్‌నాయక్, అర్జు న్‌రావు, వెంకటయ్య తదితరులు ఉన్నారు.



ఆర్థిక సాయం కోసం ఆన్లైన్లో అప్లై గడువు పెంచాలి

పెద్ద కొత్తపల్లి: తెలంగాణ రాష్ట్ర రజక వృత్తిదారులకు ఒక లక్ష రూపాయల సబ్సిడీ రుణాల కోసం ఆన్లైన్ దరఖాస్తుల గడువు పెంచాలని రాష్ట్ర రజక వృత్తిదారుల సంఘం కమిటీ సభ్యులు మొగిలి నాగరాజు, మండల రజక వృత్తిదారుల సంఘం ఉపా ధ్యక్షుడు ఇంద్రకంటి బాలస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 20 వరకే ఆన్లైన్లో అప్లై చేసుకోవడం సాధ్యం కాదని, తాసిల్దార్ కార్యాలయంలో సర్టిఫికెట్ల కోసం అన్నికులాల వారు ఒకేసారి రావడంతో ఆలస్యం జరుగుతుందని, ఆన్లైన్ కేంద్రాల వద్ద కూడా అధిక సంఖ్యలో అప్లై చేసుకునే వారు ఉండటంతో సమయం సరిపోవడం లేదని అందుకోసం ప్రభుత్వం సబ్సిడీ రుణాల గడవును పెంచాలని వారు కోరారు.

వివాహ వేడుకల్లో మండల కాంగ్రెస్ నాయకులు

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త బజారు బక్కన్న ఆహ్వానం మేరకు బుధవారం వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను పీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వరరావు వర్గ కాంగ్రెస్ నా యకులు ఆశీర్వదించారు. వివాహ వేడుకలో మైనార్టీ అధ్యక్షుడు ఎండీ బాలపీరు, గులాం రసూల్, రాజు పాల్గొన్నారు.

ఛలో కొత్త కలెక్టరేట్

నవతెలంగాణ -కందనూలు

జిల్లా కొత్త కలెక్టరేట్‌లోకి ప్రభుత్వ కార్యాలయాల తరలింపు జోరందుకుంది. ఇంటిగ్రేటేడ్ కలెక్టరేట్ ప్రారంభోత్సవం కాగానే ప్రభుత్వ జిల్లా కార్యాలయాలను తరలించాలని కలెక్టర్ పి ఉదయ్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 6న సీఎం కేసీఆర్ నూతన కలెక్టరేట్ ప్రాం గణాన్ని ప్రారంభించడంతో అధికారికంగా కార్యాలయాల తరలింపు ప్రారంభమైంది. కొత్త కలెక్టరేట్ ప్రారంభానికి ముందే ప్రభుత్వ శాఖలకు కార్యాలయాల కేటాయింపు పూర్తయింది. నాగర్‌కర్నూల్ అధనపు కలెక్టర్‌లు మనుచౌదరి, మోతిలాల్‌లు వారికి కేటాయించిన చాంబర్‌లలోకి మారిపోయారు. కలెక్టరేట్ ఏవో సైతం తనకు కేటాయించిన పరిపా లన భవనానికి మారిపోయారు. జిల్లా విద్యాశాఖఅధికారి, భూగర్భజలాల, శిశు సంక్షేమ, గ్రామీణాభివృద్ధి తదితర శాఖల అధికారులు బుధవారం తమకు కేటా యించిన ఛాంబర్లలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నర్సింగ్‌రావు గిరి వికాసం, ఉద్యోగస్తుల జీతాల జీతాల దస్త్రంపై తొలి సంతకం చేశారు. డీఈవో గోవింద రాజులు కార్యాలయ అధికారులు సిబ్బందితో నూతన కలెక్టరేట్లో సమావేశం నిర్వహించారు. జిల్లా పౌర సంబంధాల అధికారి సీతారాం కార్యాలయాన్ని షిఫ్ట్ చేసి తన కార్యకలాపాలను నూతన కార్యాలయం నుంచి నిర్వహించారు. నూతన కలెక్టరేట్‌లోకి సామాగ్రి, దస్త్రాల రాక మొదలైంది. అధికార యంత్రాంగం శనివా రం వరకు గడువు ఇచ్చి అన్ని కార్యాలయాలు కలెక్టరేట్‌లోకి రావాలని జిల్లా యంత్రాంగం ఆదేశాలు జారీ చేయడంతో బుధవారం జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయాన్ని నూతన కలెక్టరేట్లోకి తరలించారు. పాత కలెక్టరేట్ నుంచి కొత్తగా ఇంటిగ్రేటేడ్ కలెక్టరేట్ నిర్మాణంతో ప్ర భుత్వ శాఖలన్ని ఒకే భవనంలోకి రానున్నాయి. జిల్లా పరిషత్, మున్సిపల్ కార్పొ రేషన్, నీటిపా రుదల శాఖ, రవాణాశాఖ, వాణిజ్య పన్నుల శాఖ, విద్యుత్ శాఖలు మినహా మిగిలిన ప్రభుత్వ జిల్లా అధికారుల కార్యాలయాలు అన్ని ఒకేగొడుగు కిందికి రానున్నాయి. ఇప్పటి వరకు సొంత జిల్లా కార్యాలయాలు ఉన్న చోట నాగర్‌కర్నూలు డివిజన్‌స్థాయి కార్యాలయాలు, పలురకాల వైద్య సేవలను అందుబాటులోకి తేనున్నారు.



సేవకుడిలా పనిచేస్తా: ఎమ్మెల్యే గువ్వల

అచ్చంపేట రూరల్ : ప్రజల సమస్యలపై నిరంతరంగా సేవకుడిలా పనిచేస్తానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. బుధవారం అచ్చంపేట పట్టణంలోని శ్యామ్స్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన వైద్య ఆరోగ్య దశాబ్ది ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు.. సీఎం కేసీఆర్ నాయకత్వంలో అమలు చేస్తున్న విప్లవాత్మక పథకాలు, వినూత్న కార్యక్రమాలతో ప్రజావైద్యంపై ప్రజల్లో పెరిగిన నమ్మకం.. స్వరాష్ట్రంలో తొమ్మిదేండ్లలోనే దేశానికి వైద్యారోగ్య రంగం ఆదర్శంగా నిలిచిందన్నారు. ఎవరైనా మీ సేవలకు అంతారాయం కలిగిస్తే దాడు లకు దిగితే మేము అండగా ఉంటామని డాక్టర్లకు సూచించారు. ఈరో జు రాష్ట్ర రాజధానిలో 3800 హాస్పిటల్‌కు శంకుస్థాపన కేసీఆర్ చేశా రని, కెసిఆర్ కిట్లు, న్యూట్రిషన్ కిట్లు, బలాన్ని చేకూర్చి సౌకర్యం కల్పి స్తున్నామన్నారు. అచ్చంపేట్ వందపడకల ఆస్పత్రి ఓపెనింగ్ రోజే డయాలసిస్ పేషెంట్లు వేరే నియోజ వర్గం నుంచి వచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యబృందం, ఆశవర్కర్లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



పేదలకు ఇల్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాస్



నవతెలంగాణ- తెలకపల్లి

నిరుపేదలందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రజల సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఒకే కుటుంబంలో ఎక్కువమంది చిన్నచిన్న ఇండ్లలో ఉంటున్నారని పెళ్లయిన కుటుం బాలు ఎక్కడ ఉండాలో తెలియని పరిస్థితి ఉందన్నారు. నియోజకవర్గ కేంద్రాలలో కొన్నిగ్రామాల్లో డబల్‌బెడ్రూం ఇల్లు కట్టించిన పంపిణీ చేయలేదని ఆవేదన వ్యక్తంచేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డబల్‌బెడ్రూం ఇండ్ల పేరుతో ఇండ్లస్థలాల పంపిణీ జీవోను రద్దు చేసిందని దానిని వెంటనే పునరుద్ధ రించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం కొన్ని గ్రామాల్లో ఇండ్ల పట్టాలిచ్చి మళ్లీ తీసుకుంటుందని ఆవేదన వ్యక్తంచేశారు. జిల్లాలో వందల ఎకరాల భూమి ప్రభుత్వ ఆధీనంలో ఉందని ఆ భూములలో పేదలకు ఇళ్లస్థలాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. గృహలక్ష్మి ద్వారా అర్హులైన వారికి మూడు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల పోరాట వేదిక నాయకులు భాస్కర్, విజయ్‌గౌడ్, జగదీశ్వర్, రమేష్, ఆంజనేయులు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 20న విద్యా దినోత్సవం

నవతెలంగాణ- కందనూలు

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 20న విద్యా దినోత్సవాన్ని నిర్వహిస్తుంది. ఇందులో విద్యా ర్థులను సైతం భాగస్వాములను చేయడానికి "డు ఇట్ యువర్ సెల్ఫ్ సైన్స్ హ్యాకథా న్" కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని డీఈవో డాక్టర్ గోవిందరాజులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల్లో సృజనాత్మకతకు పదును పెట్టేలా తక్కువ వ్యయంతో ప్రజలకు ఉపయోగపడే ప్రయోగాలను రూపొందించి వారు రూపొందించిన వీడియోలుగా రూపొందించే ప్రక్రియ సోమవారం నుంచి ప్రారంభ మైంది. ఈ సైన్స్ హాకథాన్ ద్వారా ఎంత మంది విద్యార్థులు అయినా పా ల్గొనవచ్చు. విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టు వీడియోను విద్యా దినో త్సవం ఉదయం 10గంటల నుంచి 4గంటల లోపు www. schooledu. Telangana.gov.in వెబ్సైట్లో యూట్యూబ్ వీడియో లింక్ పొందు పరచాలి. ప్రతిభచాటిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలతోపాటు బహుమతులు అందించి ప్రోత్సహిస్తారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న గణిత, సైన్స్ ఉపాధ్యాయులు విద్యార్థులతో ఎక్కువ ప్రయోగాలను ఆన్లైన్లో నమోదు చేసేటట్టుగా కృషి చేయాలని డీఈవో తెలిపారు. వివరాలకు జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి(9989921105నంబర్‌ను సంప్రదించాలన్నారు.

క్రిమిసంహారక ముందు తాగి వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ - తిమ్మాజీపేట

మండలంలోని గుమ్మకొండ గ్రామానికి చెందిన మంగళగిరి బాలరాజు (50) అనే వ్యక్తి క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన చోటుచేసుకుంది. గ్రామస్తులు, కుటుంబ సభ్యుల తెలిపిన వివరాలు ఈ నెల 8న ఇంట్లో జరిగిన చిన్నపాటి గొడవ కారణంగా వ్యవసాయ పొ లానికి వెళ్లి క్రిమిసంహారక మందు తాగి అపస్మారక స్థితిలో పడిపోయాడు. విషయం తెలిసిన కుటుంబ సభ్యులు హుటాహుటిన మహబూ బ్నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆరురోజులుగా ఆస్పత్రిలోనే చికిత్స పొందుతూ మంగళవారం బాలరాజు మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మృతుడికి భార్య, కూతురు కుమారుడు ఉన్నారు.

కులవృత్తిదారులను ఆదుకుంటాం

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

నవ తెలంగాణ -అచ్చంపేట రూరల్

అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం సీఎం కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. బుధవారం పట్టణంలోని శామ్స్ ఫంక్షన్‌హాల్‌లో తెలంగాణ రాష్ట్ర మేదర సంఘం ప్రచార కార్యదర్శి ప్యారసాని రమాకాంత్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్‌కు కృతజ్ఞతా పూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కులవృత్తిదారులకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చేయడం చాలా గొప్ప విషయమని అన్నారు. ఈ అవకాశాన్ని అందరూ ఉపయోగించుకోవాలన్నారు. ఈ నెల 20 లోపల ఆన్లైన్ చేసుకున్న మేదర కులస్తులందరికీ ఈ పథకం ద్వారా లబ్ది చేకూరే విధంగా కచ్చితంగా ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కా ర్యదర్శి పారసాని కొండలయ్య, రాజకీయ వేదిక అధ్యక్షులు కోన రాము, శ్రీశైలం సత్రం కమిటీ డైరెక్టర్ పోతుల శేఖర్, మండల అధ్యక్షుడు పోతుల ఈశ్వరయ్య, రాజు, ప్యారసాని శేఖర్, బాలరాజు, శ్రీనివాస్, వెంకటేష్, మంజుల, పావని, సునీత, హైమావతి, మాధవి, భారతమ్మ, పార్వతమ్మ పాల్గొన్నారు.



జులై 1న గ్రూప్ - 4 పరీక్షలు



నారాయణపేటటౌన్ : జూలై 1న గ్రూప్ -4 పరీక్షను నిర్వహించేందుకు జిల్లాకేంద్రంలో కేంద్రాల ఏర్పాటుకై సన్నహాలు ప్రారంభించాలని అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ అధికారులకు ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాటశాల లను కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టా లన్నారు. జిల్లా లో మొత్తం 25 కేంద్రాలలో పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 10గం.నుంచి 12:30 వరకు పేపర్ 1 పరీక్ష, మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 5 వరకు పేపర్-2 పరీక్ష ఉంటుం దని తెలిపారు. ఇంగ్లీష్, తెలుగు, ఉర్దూ మాధ్యమాల్లో పరీక్ష నిర్వహిస్తారని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉన్నత పాటశాల (గ్రౌండ్ స్కూల్) లో విద్యార్థులతో మమేకం అయి వేసవి సెలవులలో ఏమి చేశారు అని అడగగా కొందరు విద్యార్థులు వేసవిలో వినోద క్లాసెస్ లకు వెళ్ళామని చెప్పడం తో వేసవి వినోద తరగాతులలో ఏమి నేర్చుకున్నారని అడిగారు.. అనతరం విద్యార్థులకు కూడిక, భాగాహరాలు చేయాలన్ని డిజిటల్ బోర్డుపై వేసి వాటికి సమాధానాలు రాయలన్నారు. అయన వెంబడి డీటీ నారాయణ, ఆయా స్కూల్ ప్రధానోపాద్యాయులు పాల్గొన్నారు.

నీట్‌లో విద్యార్థిని ప్రతిభ



నారాయణపేటటౌన్ : బుధవారం వెలువడిన నీట్ ఫలితాలలో జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి కాలేజ్ విద్యార్థిని మీనాక్షి నీట్‌లో ప్రతిభ కనబర్చినట్లు కళా శాల ప్రిన్సిపాల్ రామకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలి పారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి కోఆపరేటివ్ జూనియర్ కళాశాలలో గత విద్యా సంవత్సరం ఇంటర్మీడియట్ లో ఉత్తమ మార్కు లు 984 సాధించిన మీనాక్షి లక్ష్మి నారాయణ అనే అమ్మాయి నీట్ లో 534 మార్కులు సాధించి మెడికల్ సీట్ సాధించిది. అమ్మాయి నీట్‌లో ర్యాంక్ సాధించడంపట్ల కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, కళాశాల యాజ మాన్యం, అధ్యాపక బృందం విద్యార్థినిని అభినందించారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి



గట్టు : ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించి, పోస్ట్ అకౌంట్ ఉన్న వారికి పాస్‌బుక్కులు ఇవ్వాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా కార్యదర్శి నర్మద కోరారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట మహిళా సంఘం, సీఐటీయూ , సీపీఎం ఆధ్వర్యంలో ఎంపీడీవో చెన్నయ్య, ఏపీవో కేజే రామలింగేశ్వర్ ప్రసాద్‌కు వినతి పత్రం అందజశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో పని చేసినటువంటి ఉపాధి హామీ కూలీలకు పెండింగ్‌లో ఉన్న డబ్బులు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే చాలామందికి పోస్ట్ ఆఫీసు అకౌంట్లో వున్నాయని, వారికి తక్షణమే అకౌంటు పాసు పుస్తకం జారీ చేయాలన్నారు. గతంలో అకౌంట్ ఉన్నవారికి ఆడిట్ పేరు మీద పుస్తకాలు పోస్టు అధికారులు తీసుకున్నారని, వాటిని తక్షణమే ఇవ్వాలని ఎందుకంటే పనిచేసే రెండు మూడు నెలలైనా అకౌంట్ బుక్స్ లేకపోవడంతో పేమెంట్ చెల్లించడం లేదని అన్నారు. గతంలో పెండింగ్‌లో ఉన్న డబ్బులు తక్షణమే చెల్లించాలన్నారు. రోజు కూలి రూ. 600లు చెల్లించాలని, ఉపాధి హామీకి నిధులు పెంచి 200 రోజులకు పెంచాలన్నారు. కూలీలకు నీడ , నీరు ,వైద్యం, మెడికల్ కిట్స్, పారా తదితర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ , సీపీఎం మండల నాయకులు టీ. తిమ్మప్ప , కూలీలు నీలమ్మ , శంకరమ్మ , రాధమ్మ , తిమ్మక్క , పెద్ద నర్సింలు, జంగిల్ అప్ప , తాయప్ప తదితరులు పాల్గొన్నారు.

గుంతల పరిశీలన

గట్టు: బుధవారం మండలంలోని చమన్‌ఖాన్ దొడ్డి గ్రామపంచాయతీ శివారులోని ఫారెస్ట్ భూములను ఎంపీడీవో చెన్నయ్య , ఏపీవో ప్రసాద్, ఫారెస్ట్ అధికారి రాఘవేందర్‌లు పరిశీలించారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా హరితోత్సవంలో మొక్కలను నాటడానికి గుంతలు తవ్వి వాటిని పరిశీలించినట్లు అధికారులు తెలిపారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని చెట్లను నాటడానికి ముందు జాగ్రత్తగా గుంతలను తవ్వించారు.

రోగులకు పండ్ల పంపిణీ

గట్టు : తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు ,పాలు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గట్టు ఎంపీటీసీ ఎస్ కృష్ణ , సీహెచ్ హుస్సేన్ , ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడికి సన్మానం

గట్టు : మండలంలోని మాచర్ల గ్రామానికి చెందిన జీ.వెంకటస్వామి గౌడ్ జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించినందుకు గట్టు మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మన్న ఆధ్వర్యంలో బుధవారం ఆయన స్వగృహంలో కలిసి పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇందువాసి విజయ్ కుమార్,గట్టు మండల ఎస్సీ సెల్ మండల నాయకులు నరసింహ , గద్వాల తాలూకా యూత్ కాంగ్రెస్ నాయకులు బండారి యోహాను, మండల ఎస్సీ సెల్ నాయకులు టీ.రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదాతకు అవార్డు ..



నారాయణపేటటౌన్ : ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో నారాయణపేట జిల్లాకేంద్రంలో 59 పర్యాయాలు రక్త దానం చేసిన రఘువీర్ యాదవ్‌కు రాష్ట్ర గవర్నర్ తమిళ్ సై సౌందర రాజన్ చేతుల మీదుగా అవార్డ్‌ను అందుకున్నారు. రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ కె. సుదర్శన్‌రెడ్డితో కలిసి అవార్డ్ అందుకోవడం ఆనందంగా ఉందని రఘువీర్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ఎంసీ సభ్యులు ఏ.చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ రక్త దాతలను అభినందించారు. రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ కే. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడే అవకాశం సామాన్య ప్రజలకు కూడా ఈ రక్తదానం వల్ల కలుగుతుందని పేర్కొన్నారు.

అక్షరాభ్యాసంలో ఎంఈఓ

ఊట్కూర్ : మండలంలోని తిప్రస్‌పల్లి గ్రామంలోని యూపీఎస్ పాఠశాలలో జరిగిన అక్షరాభ్యాస కార్యక్రమంలో ఎంఈఓ వెంకటయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులచే అక్షరాలు రాయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలని, వాటికోసం వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం కల్పించే సౌకర్యాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అర్హులందరికీ డబుల్ బెడ్రూం ఇవ్వాలి

- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి భూపాల్



నారాయణపేట టౌన్ : నారాయణపేట జిల్లాలో అర్హులందరికీ డబుల్ బెడ్రూం నిర్మించి ఇవ్వాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి భూపాల్ డిమాండ్ చేశారు. బుధవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో జరిగిన జిల్లా సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సదస్సుకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ అధ్యక్షత వహించగా సొంత ఇంటి స్థలం ఉన్నవారికి రాష్ట్ర ప్రభుత్వం మూడు లక్షల రూపాయలు ఆర్థిక సాయం ప్రకటించిందని దానిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా తెలంగాణ ప్రభుత్వం ఏ ఒక్కరికి కూడా డబల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి ఇవ్వలేదని విమర్శించారు. ఇల్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జూన్ 23న అన్ని మండల కేంద్రాల్లో ధర్నాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు జీ.వెంకట్రామారెడ్డి ,బలరాం ,జోషి రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం

- జెడ్పీ చైర్‌పర్సన్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్లు


నారాయణపేటలో..



దరూర్‌లో..

నారాయణపేట టౌన్ : ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు జెడ్పీ చైర్‌పర్సన్ వనజమ్మ అన్నారు. బుధవారం నారాయణపేట పట్టణంలోని అంజన గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో జెడ్పీ చైర్ పర్సన్ కె. వనజ ఆంజనేయులు గౌడ్ కలెక్టర్ కోయ శ్రీ హర్ష మున్సిపల్ చైర్ పర్సన్ తో కలిసి జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు వైద్య శాఖకు పెద్దపీట వేసి, అన్ని వర్గాల ప్రజలకు వైద్య సేవలు అందేలా కృషి చేస్తున్నారని తెలిపారు. 33 జిల్లాలలో మెడికల్ కళాశాలలో ఏర్పాటు చేయడం ద్వారా మరింత చేరువైనట్లు తెలిపారు. కలెక్టర్ కృషి వల్ల జిల్లా మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ మహిళలకు ప్రతి మంగళవారం వైద్యులు గ్రామాలకు వచ్చి ఉచితంగా ఎనిమిది రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేస్తారని తెలిపారు. జిల్లాలో కంటి వెలుగు కార్యక్రమం ద్వారా 2.7 మందికి కంటి పరీక్షలు నిర్వహించి అద్దాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. వైద్య సేవలలో నారాయణపేట జిల్లా టాప్ ఐదు లో ఉన్నదని ఈ సందర్భంగా వైద్యులను అభినందించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో నార్మల్ డెలివరీలు 85శాతం ఉన్నాయని అన్నారు. జిల్లా నూతన ఆసుపత్రి త్వరలో ప్రారంభానికి సిద్ధం చేస్తామని తెలిపారు. డయాలసిస్ డెంటిస్ట్ ఆర్థోపెడిక్ డాక్టర్లు ఉన్నారన్నారు. రూ.2వేల విలువగల కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ వల్ల గర్భిణులకు పౌష్టికాహారం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముందు వైద్య ఆరోగ్యశాఖ పథకాలకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఉద్యోగస్తులకు బహుమతులు, ఆశా వర్కర్లకు చీరలను పంపిణీ చేశారు. జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో దశాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్న సందర్భంగా ప్రజా ప్రతినిధులకు మర్యాదలు లేకుండా పోయాయని ప్రోటోకాల్ పాటించడం లేదని దామరగిద్ద ఎంపీపీ బక్క నర్సప్ప మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ రామ్ మనోహర్ రావు , జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ మల్లికార్జున్, ఎంపీపీలు , జెడ్పీటీసీలు, వైద్యులు, సిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

ధరూర్ : మహిళల ఆరోగ్యానికి తెలంగాణ ప్రభుత్వం పెద్ద పీట వేసిందని , ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కార్యక్రమాలు చేపట్టారని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. బుధవారం కేఎస్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా వైద్య ఆరోగ్య దినోత్సవాన్ని జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ సరితా , కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత జిలాలో ఆరోగ్యానికి పెద్ద పీట వేసిందని అన్నారు. గతంలో జిల్లా ప్రజలు వైద్యం కోసం కర్నూల్, రాయచూరు వెళ్లేవారని, తెలంగాణా ఏర్పడిన తర్వాత ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన సేవలు అందించేదుకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసిందని, జిల్లలో రేడియాలజి ల్యాబ్, సెంట్రల్ డ్రగ్ స్టోర్ ఏర్పాటు చేశారని, 55 సబ్ సెంటర్లు ప్రజలకు అందుబాటులోకి తెచ్చారని, మూడు బస్తి దవఖనాలు ఏర్పాటు చేసి ఆశలు, ఏ ఎన్ ఎం లుసబ్ సెంటర్లలో పని చేసి ప్రజలకు మంచి సేవలు అందించాలని అన్నారు. పీహెచ్సీలకు ప్రజలు వచ్చేలా చూడాలని, మందులు అందుబాటులో ఉంచాలని అన్నారు. పీహెచ్సీలకు అవసరమైన ఫర్నిచర్ ఏర్పాటు చేసుకోవాలని, మెరుగైన సేవలు అందించాలని కోరారు.గర్భిణులకు పోషకాహారం కోసం వారి రక్తహీనత తొలగించడానికి న్యూట్రిషన్ కిట్ అందజేస్తున్నట్లు తెలిపారు. ఆశాలు ఇంటింటికీ వెళ్లి ఈ కిట్‌పై కౌన్సెలింగ్ ఇవ్వాలన్నారు. దీంతో పాటు బిడ్డ పుట్టిన తర్వాత సంరక్షణ కొరకు కిట్టు ఇవ్వడంతో పాటు డబ్బులు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. మల్దకల్, క్యాతూర్, మానవపాడుమూడు పీహెచ్‌సీలలో ఆరోగ్య మహిళ అని జిల్లాలో ఈ రోజే ప్రారంభిం చామన్నారు. ప్రతి మంగళవారం కూడా మహిళలకు ఓపీలు నిర్వహించడం జరుగుతుందని, మహిళలకు ఉన్న స్పెషల్ సమస్యల మీద ఓపి అండ్ స్క్రానింగ్ చేయడం జరుగుతుందన్నారు. ఆరోగ్య మహిళల సమస్యలపై డాక్టర్లు, స్టాఫ్ నర్స్ ,ఆశాలు ప్రత్యేక దృష్టి పెట్టి మీ ఏరియాలో మహిళలు ఎటువంటి సమస్యలతో బాధపడుతున్నారు.. ప్రత్యేక సమస్యలతో బాధపడుతున్న వారిని గుర్తించి ప్రతి మంగళవారం కూడా వారికి వైద్య సేవలు అందించాలని అన్నారు. మహిళల చెక్ అప్ కొరకు సబ్ సెంటర్లలో 19 మంది వైద్య సిబ్బందికి ఉత్తర్వులు జారీ చేశారు. . అంతకు ముందు ఆరోగ్య మహిళ పోస్టర్ ను విడుదల చేశారు. అదే విదంగా ఎస్ సీడీ మందుల కిట్ ను పంపిణీ చేశారు. న్యూట్రిషన్ కిట్లను అందజేశారు.ఉత్తమ వైద్యులకు, నర్సు లకు , ఆశా కార్యకర్తలకు యునిఫాం, మెమెంటో, సర్టిఫికెట్‌లతో సన్మాని ంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి శశికళ , స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి ముసాయిదా బేగం, ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్ , ఎం పీపీ ప్రతాప్ గౌడ్ , బాష్కర్, డాక్టర్ కిషోర్, డాక్టర్ శ్యామ్, డాక్టర్ హృషాలిని పాల్గొన్నారు.

అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్



ధరూర్ : సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న దృష్ట్యా ఎన్నికల నిర్వహణ అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన అంశాలపై దృష్టిని కేంద్రీకరించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ సూచించారు. ఓటరు జాబితాలో తమ పేరును తొలగించారంటూ అర్హులైన ఏ ఒక్క ఓటరు నుంచి కూడా ఫిర్యాదులు రాకుండా జాబితా పకడ్బందీగా, పారదర్శకంగా ఉండేలా పరిశీలన చేసుకోవాలని అన్నారు. బుధవారం కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ఇది ఎన్నికల సంవత్సరం అయినందున ఓటరు జాబితాను పునః పరిశీలించుకుని ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే వెంటనే సరి చేసుకోవాలన్నారు. 2018 , 2019 ఎన్నికల సమయంలో ఓటరు జాబితాతో పోలిస్తే, ప్రస్తుతం ఎక్కడైనా ఓటర్ల సంఖ్య తగ్గినట్లైతే అందుకు గల కారణాలను పరిశీలించాలని, క్షేత్ర స్థాయిలో సిబ్బంది ఇంటింటికి తిరిగి పరిశీలన జరిపే ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఈ నెల 23 నాటికి ఇంటింటి సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. కొత్తగా ఓటు హక్కు పొందిన వారికి పోస్టల్ శాఖ ద్వారా ఓటరు గుర్తింపు కార్డు అందించే ప్రక్రియను కొనసాగించాలన్నారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడే నాటికి ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని ప్రక్రియలు పూర్తయ్యేలా ఏర్పాట్లు చేసుకోవాలని హితవు పలికారు. ఇప్పటికే ఈ.వీ.ఎం ల ప్రాథమిక పరిశీలన ప్రక్రియ ఆయా జిల్లాలలో ప్రారంభమయ్యిందని గుర్తు చేశారు. జూలై 01 నాటికి పరిశీలన ప్రక్రియ పూర్తవుతుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉన్న సౌకర్యాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన సిబ్బందిని గుర్తించాలని, ఎక్కడైనా అందుబాటులో లేని పక్షంలో ప్రత్యామ్నాయ చర్యలకు సంబంధించిన ప్రణాళికను రూపొందించుకోవాలని సూచించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి పూర్తి అవగాహన కల్పించేందుకు వీలుగా దశల వారీగా శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అన్నారు. అన్ని చోట్ల పోలింగ్ శాతం పెరిగేలా చొరవ చూపాలని, ముఖ్యంగా గత ఎన్నికల్లో రాష్ట్ర సగటు కంటే తక్కువ పోలింగ్ నమోదైన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. ఎన్నికల సమయంలో సామాజిక మాధ్యమాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, తప్పుడు వదంతులు వ్యాపింపజేసే వారి పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఎన్నికల నియమావళి తు.చ తప్పకుండా అమలయ్యేలా చూడాలని, భద్రతా పరమైన ఏర్పాట్లపై దృష్టిని కేంద్రీకరించాలని వీ.సీలో పాల్గొన్న సందర్భంగా డీ.జీ.పీ అంజనీకుమార్ యాదవ్ పోలీస్ కమిషనర్లు, ఎస్పీ లకు సూచించారు. వీడియో కాన్ఫరెన్సులోనూతన సమీకృత కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, , జిల్లా ఎస్ పి సృజన,అదనపు కలెక్టర్ అపూర్వ్ చౌహాన్, ఎన్నికల విభాగం వరలక్ష్మి పాల్గొన్నారు.

సీడ్ పత్తి రైతులను ఆదుకోవాలి

- తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వీవీ నరసింహులు



గట్టు : ఎర్ర తెగులుతో నష్టపోయిన సీడ్ పత్తి రైతులకు తక్షణమే నష్టపరిహారం కింద ఎకరాకు రూ.50 వేలు చెల్లించి ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వీవీ నరసింహ కోరారు. బుధవారం గట్టు మండలంలోని ఇందువాసి బోయలగూడెం గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలో గత 20సంవత్సరాల నుంచి ఈ ప్రాంతంలో రైతులు సీడ్ పత్తి సాగు చేస్తూ దేశానికి నాణ్యమైన విత్తనాలు అందించడంలో అగ్రగామిగా ఉన్నారన్నారు. కానీ విత్తనాలను ఉత్పత్తి చేస్తున్న రైతుల పరిస్థితి ఈ ప్రాంతంలో దయనీయ స్థితిలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. 2011లో రాసి కంపెనీకి సంబంధించిన సుంకు రాకపోవడం వల్ల రైతులు నష్టపోయారని, అలాగే 2015లో ఎర్ర తెగులు వైరస్ సోకి ఈ ప్రాంతంలో 47 వేల ఎకరాల దాకా పెద్ద మొత్తంలో నష్టం పోయారని వాపోయారు. ఈ నష్టాన్ని మొత్తం కంపెనీలు ఆర్గనైజర్లు రైతుల మీద తోసేసిన పరిస్థితి. అలాగే 2017-18 సంవత్సరాలలో పెద్ద మొత్తంలో వర్షాలు వచ్చి రైతులు పెద్ద మొత్తంలో నష్టపోయారని అన్నారు. ఈ రకంగా ప్రతి సంవత్సరం అతివృష్టి , అనావృష్టి , రకరకాల వైరస్ల కారణంగా రైతాంగం పెద్దమొత్తంలో పెట్టుబడులు పెట్టి నష్టపోతున్నా ఇప్పటివరకు నష్టపోయిన పంటలకు పరిహారం ఇచ్చే విధంగా ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించడంలో కంపెనీలు, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. గతంలో రైతు సంఘాలు ప్రభుత్వ అధికార యంత్రాంగం కూర్చొని మాట్లాడి విత్తనాలు రైతులకు ఖరీఫ్ సీజన్ ప్రారంభం సందర్భంగా ఇవ్వాలని, పంటలకు ఇన్సూరెన్స్ కల్పించాలని అన్నారు. ఈ సంవత్సరం కంపెనీలు ఆర్గనైజర్లు సీజన్ రాకముందే అంటే ఒక నెల ముందుగానే విత్తనాలు ఇవ్వడం వల్ల ముందుగానే అనుకోకుండా అల్పపీడనం వల్ల వర్షాలు రావడంతో రైతంగం భూములను సాగు చేసి విత్తనాలు విత్తి 40 రోజుల గడిచిన తర్వాత మొత్తం పంటలకు వైరస్ సోకిందని, దీంతో ఒక్కో రైతు దాదాపు ఎకరానికి 30 నుంచి 40 వేల దాకా నష్టపోయారని ఈ నష్టాన్ని ప్రభుత్వ యంత్రాంగం వ్యవసాయ అధికారులు పరిశీలన చేసి నష్టం ఎంత జరిగిందో అంచనవేసి పరిహారం అందించేవిధంగా చర్యలు తీసుకో వాలన్నారు. గట్టు మండలంలోని బోయిలగూడెం ఇందువాసి గ్రామాల్లోని పొలాలను పరిశీలించగా దాదాపు ఈ రెండు గ్రామాల్లో 500 ఎకరాల పైచిలుకు నష్టం జరిగిందన్నారు.ఇందులో ప్రధానంగా కౌలు రైతుల ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు జంగటి నర్సిములు , రైతు సంఘం నాయకులు తిమోతి, రాజు ,తిమ్మప్ప, ఎలీషా , భీమేష్, రాములు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలకు సొంత భవనం నిర్మించాలి

- పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీ.భాస్కర్



మక్తల్ : మక్తల్‌లో గత సంవత్సరం ఏర్పాటైన ప్రభుత్వ డిగ్రీ కాలేజ్‌కు సొంత భవనం నిర్మించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక తహసీల్దార్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గంలో ఎన్నో ఉద్యమాలు నిర్వహించి సాధించుకున్న ప్రభుత్వ డిగ్రీ కాలేజీకి ఇప్పటివరకు ఎటువంటి భవనాలను కేటాయించలేదని అన్నారు. గత సంవత్సరంలో అన్ని తరగతులు నిర్వహిస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఈ సంవత్సరం దోస్తులు మక్తల్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ వెబ్ ఆప్షన్ వస్తున్నది అయితే మక్తల్ చుట్టుపక్కల గ్రామాలకు చెందిన విద్యార్థిని , విద్యార్థులు మక్తల్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో వెబ్ ఆప్షన్ చేసుకుంటున్నారన్నారు. అలా చేసుకోవడం వల్ల విద్యార్థులకు ఈ నెల 16వ తారీకు సీట్ అలాట్మెంట్లు ఉంటుందని, అయితే విద్యార్థులు ఎక్కడ వచ్చి సర్టిఫికెట్ సబ్మిట్ చేయాలో ఏ బిల్డింగ్‌కి వెళ్లాలనే అయోమయంలో విద్యార్థులు ఉన్నట్లు పేర్కొన్నారు. కనీసం ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఉందని ఒక బోర్డు కూడా ఎక్కడ పెట్టలేదని, పాలకులు, ప్రభుత్వ అధికారులు స్పందించి మక్తల్ డిగ్రీ కాలేజీకి భవనాలు కేటాయించి అడ్మిషన్ పొందిన విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షురాలు సంధ్య , జిల్లా సహాయ కార్యదర్శి బాలు , జిల్లా నాయకులు అజయ్, సాయి కుమార్, రాము, మనూష తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాలను అభివృద్ధి చేయడమే లక్ష్యం



ఉండవల్లి : అన్ని రంగాలను అభివృద్ధి చేయడమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని జెడ్పీ చైర్ పర్సన్ సరిత, మహబూబ్నగర్ శాసనమండలి సభ్యులు చల్ల వెంకట్రామిరెడ్డి ,ఎమ్మెల్యే అబ్రహం అన్నారు. బుధవారం అల్లంపూర్ చౌరస్తాలో వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో డెబ్బైఆరు లక్షలతో నూతన భవన నిర్మాణం కోసం భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ స్వర్ణమ్మ, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఏ డీ పుష్పావతమ్మ , సెక్రెటరీ ఎల్లప్ప , సూపర్వైజర్ సునీల్ కుమార్ , సిబ్బంది, బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైద్య దినోత్సవం..

దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అలంపూర్ చౌరస్తాలోని మార్కెట్ యార్డ్‌లో వైద్య దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అబ్రహం మాట్లాడుతూ అల్లంపూర్ నియోజకవర్గంలో ప్రజల ఆరోగ్యం కోసం 100 పడకల ఆసుపత్రి మంజూరు చేయించి పనులు పూర్తిచేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమంగా సేవలు అందించిన ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బందిని పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. రోగులకు మెరుగైన సేవలు అందించిన వైద్యులను అభినందించారు. ఆరోగ్య సేవలు నియోజవర్గంలో రోగులకు ఎంతగానో సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి, ఆయా మండలాల వైద్యులు, హెల్త్ సూపర్వైజర్లు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలీసు కుటుంబాల సంక్షేమనికి కృషి : ఎస్పీ



నారాయణపేట టౌన్ : మద్దూర్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తున్న హెడ్ కానిస్టేబుల్ ఎండీ. యూనస్ గత సంవత్సరం డిసెంబర్‌లో అనారోగ్య కారణాలవల్ల మృతి చెందాడు. దీంతో ఆయన భార్య ఎండీ షాహినాస్ బేగం, కుమారుడు ఎండీ. ఇలియాస్‌లకు విడో ఫండ్ కింద రూ.10 వేల చెక్కును బుధవారం ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కుటుంబ స్థితి గతులను, పిల్లల విద్యా అభ్యసన తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. విధి నిర్వహణలో మరణించిన పోలీస్ కుటుంబాలకు అన్ని వేళలా అండగా ఉంటూ .. వారి సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. బాధిత కుటుంబానికి రావాల్సిన పెన్షన్ , ఉద్యోగం త్వరగా వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమములో కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ కౌముది తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే



ధరూరు : తెలంగాణ రాష్ట్ర ఇంటిలిజెన్స్ విభాగంలో అడిషనల్ ఎస్పీ విధులు నిర్వహిస్తున్న బాలకోటి కుమార్తె వివాహం హైదరాబాద్ లోని హస్తినాపురం జీఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్ లో జరిగిన వేడుకల్లో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంబడి మున్సిపల్ చైర్మన్ బీ.ఎస్ కేశవ్ , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీధర్ గౌడ్ , ఎంపీపీ విజయ్, గట్టు మండలం సర్పంచులు సంఘం అధ్యక్షుడు హనుమంతు నాయుడు పాల్గొన్నారు.

నేడు జెండావిష్కరణ

నర్వ : తెలంగాణ వ్యాప్తంగా నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం 9.00 గంటలకు రాయికోడు గ్రామ పంచాయతీ వద్ద జెండాను ఆవిష్కరించడం జరుగుతుందని సర్పంచ్ డీ సుశీలశ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పారిశుద్ధ్య కార్మికులు, ఆశా వర్కర్లు, మహిళా సంఘాల సభ్యులను సన్మానిస్తున్నట్లు తెలిపారు. గ్రామ పెద్దలు, ప్రజా ప్రతనిధులు, ఆయా పార్టీల నాయకులు, యువకులు, మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.